


www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## గ్రూప్ ఫలితాల ప్రకటన షెడ్యూల్ విడుదల !



శనివారం 8 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 330 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



**ఖమ్మం, మార్చి 7 (అక్షరం న్యూస్)**

అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఇవాళ(శుక్రవారం) మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# అన్నిరంగాల్లో మహిళలకు రేవంత్ ప్రభుత్వం ప్రాధాన్యం



**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

అని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ(శుక్రవారం) యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో , స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

## -డిఏ ప్రకటించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డిఏ వల్ల ఆర్టీసీ పై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని వెల్లడించారు. ఈ మేరకు ఆయన నేడు ఒక ప్రకటన విడుదల చేశారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు , దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా ప్రయాణం చేసినట్లు తెలిపారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షలు పెరిగిందన్నారు. దీనివల్ల ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన వారు

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై విచారణ..

ఢిల్లీ: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో అక్రమాలు జరిగాయంటూ సుప్రీంకోర్టు లో వేసిన పిటిషన్?పై ఇవాళ (శుక్రవారం) విచారణ జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఉన్నత న్యాయస్థానాన్ని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి (%చీుస్త్రుఎ జీుఖుతీఎస్త్రుఅ =వఎఎఎ%) ఆశ్రయించారు. అవినీతిపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని ఆయన కోరారు. కాగా, దీనిపై ఇవాళ విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజీవ్ కుమార్‌ల ధర్మాసనం నాగం, మేఘా సంస్థ తరఫు వాదనలు విన్నారు.మరోవైపు గతేడాది డిసెంబర్‌లో విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు బేల్(%దీఎజూ%) అఫిడవిట్ దాఖలు చేసింది. ఎత్తిపోతల పథకానికి సరఫరా చేసిన యంత్రాలు, తమకు వచ్చిన బిల్లులు, తదుపరి తమ బాధ్యత వంటి విషయాలను అఫిడవిట్‌లో



# ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్



**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది.

# పదో తరగతి విద్యార్థులకు తీపి కబురు చెప్పిన తెలంగాణ సర్కార్..

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

తెలంగాణ వ్యాప్తంగా మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి హాల్ టికెట్లను విడుదల చేసింది. తమ అధికారిక వెబ్ సైట్ %షషష.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ% నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎస్ఎస్‌సీ బోర్డు తెలిపింది. హాల్ టికెట్లు కావాల్సిన విద్యార్థులు మార్చి 7 నుంచి నేరుగా సైట్ నుంచి వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పింది. మరోవైపు జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వారా కూడా ప్రతి పాఠశాలకూ ఇప్పటికే హాల్ టికెట్లను చేరవేసినట్లు వెల్లడించింది. ప్రతి ఒక్క విద్యార్థీ పరీక్ష గదికి తప్పకుండా వాటిని తీసుకెళ్లాలని సూచించింది.కాగా, ఈనెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకూ పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 09:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకూ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మరోవైపు విద్యార్థులకు ఏమైనా అనుమానాలు ఉన్నా, సమాచారం కావాలన్నా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కార్యాలయం నంబర్ 040-23230942కు ఫోన్ చేసి వివరాలు తెలుకోవచ్చు.




# తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ



# గ్రూప్ ఫలితాల ప్రకటన షెడ్యూల్ విడుదల !

%తెలంగాణలో గ్రూప్ ఫలితాల ప్రకటన షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (%ు+ూాజ%) ప్రకటించింది. గ్రూప్-1, 2, 3 ఫలితాలను ఈ నెల 10 నుండి 18 మధ్య ప్రకటించనున్నట్లు టీజీఎస్పీఎస్సీ తెలిపింది.

టీజీఎస్పీఎస్సీ తాజా షెడ్యూల్ ప్రకారం..
??మార్చి 10న గ్రూప్-1 ఫలితాలు విడుదల కానున్నాయి, అదే రోజున అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలు కూడా వెల్లడిస్తారు. ఆ తర్వాత, సంబంధిత అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుంది.

??గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను మార్చి 11న ప్రకటించనుంది టీజీఎస్పీఎస్సీ.

??గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను మార్చి 14న ప్రకటిస్తుంది.

??హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు వరుసగా మార్చి 17, 19 తేదీలలో విడుదల చేయనుంది టీజీఎస్పీఎస్సీ కమిషన్.

జేఏసీ సభ్యులతో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి
%మీుతీఎష్ట 7, 2025

%తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు ఉద్యోగుల జెఎసితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధులు భట్టి విక్రమార్కకు పలు డిమాండ్లు చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను మంజూరు చేయాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని వారు కోరారు.

జెఎసి ప్రతినిధుల డిమాండ్లకు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా% గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్స్ పెండింగ్ లో పెట్టి వెళ్లిందని అన్నారు.

గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని%ొా% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు పదివేల కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించిందన్నారు.

మిగిలి ఉన్న పెండింగ్ బిల్లులను రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన చెల్లిస్తాం అని హామీ ఇచ్చారు.

గత పదేళ్లలో మీరు పడిన కష్టాలను పాదయాత్రలో నేను స్వయంగా చూశాను అని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని బరోసా ఇచ్చారు.

# అన్నిరంగాల్లో మహిళలకు రేవంత్ ప్రభుత్వం ప్రాధాన్యం

మహిళలకు సమాన అవకాశాలు..
అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు.
మహిళలకు వడ్డీ లేని రుణాలు..
ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్

కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది.

గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి అభినందించారు.

మహిళా స్వయం సంఘాల ద్వారా అద్దె బస్సులు

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికుల అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైక్య సంఘాల చేతే బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల తొ ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది.

రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. రేపు మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ తో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు.

ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్ ,ఖమ్మం ,కరీంనగర్ , మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేశారు. మండల మహిళా సమైక్య ల ద్వారా కొనుగోలు చేసిన ఇందిరా మహిళా ఆర్టీసీ బస్సుల ద్వారా బస్సుల డిమాండ్ ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. మహిళా ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

# ఆ అంశంపై తొలిసారి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీజేపీకి గట్టి కౌంటర్..

డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలతోపాటు పంజాబ్ వంటి రాష్ట్రాలకూ నష్టం జరగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బిహార్, మధ్యప్రదేశ్, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాలకు మాత్రమే లబ్ధి చేకూరుతుందని ఆయన చెప్పారు.

%ణవశ్రీఱఎఱఓఱశీఅ ×ంంబవ%: ఆ అంశంపై తొలిసారి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీజేపీకి గట్టి కౌంటర్..
%జవీ =వఝుత్ష్ర =వ౬౬౬
%ఢిల్లీ: దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన డీలిమిటేషన్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. డీలిమిటేషన్‌పై చర్చ జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. దక్షిణాదిలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీ నేరుగా అధికారంలో లేదని, అందుకే ప్రతీకారం తీర్చుకోవడానికి ఈ అంశాన్ని తెరపైకి తెచ్చినట్లు ముఖ్యమంత్రి ఆరోపించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా టుడే నిర్వహించిన కాంక్లేవ్‌లో తెలంగాణ సీఎం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "డీలిమిటేషన్‌కు దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వినిపిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేయడమే లక్ష్యంగా మోదీ సర్కార్ డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోంది. దక్షిణాదిలో బీజేపీకి సరైన ప్రాతినిధ్యం లేదు. ఎన్డీయే మూడోసారి అధికారం చేపట్టినా గెలిచిన 240 సీట్లలో దక్షిణాది నుంచి కేవలం 29 స్థానాలే దక్కించుకుంది. అందుకే నియోజకవర్గాల పునర్ విభజన చేయాలని భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ సమగ్రంగా అమలు చేశాయి. "మేమిద్దరం మనకిద్దరు" అనే నినాదం గతంలో కేంద్రం తెచ్చింది. దానికి కట్టుబడి ఉండడం వల్లే దక్షిణాదిన జనాభా తగ్గింది. 30 ఏళ్లపాటు డీలిమిటేషన్ అమలు చేయకుండా ఉంటే దక్షిణ భారతదేశ సత్తా ఏంటో చూపిస్తాం.



30 ఏళ్ల తర్వాత మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి. అప్పుడు ఈ ప్రాంతాల్లో జనాభా ఎలా పెరుగుతుందో తెలుస్తుంది. ఇప్పుడు డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలతోపాటు పంజాబ్ వంటి రాష్ట్రాలకూ నష్టం జరుగుతుంది. బిహార్, మధ్యప్రదేశ్, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాలకు మాత్రమే లబ్ధి చేకూరుతుంది. ఒకవేళ డీలిమిటేషన్ జరిగితే 1971 నాటి జనాభా లెక్కల ఆధారంగానే చేయాలి. హిందీని బలవంతంగా రుద్దడాన్ని మేం వ్యతిరేకిస్తాం. హైదరాబాదులో ఒలంపిక్ క్రీడలు నిర్వహించడానికి అవసరమైన మౌలిక వసతులున్నాయి. స్పోర్ట్స్‌కు అన్ని విధాలా తెలంగాణ అనుకూలంగా ఉంది.
దేశానికి వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ తరలించుకుపోతున్నారు. ఇదెక్కడి న్యాయం?. ఉచిత పథకాలపైనా దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. తెలంగాణ ఏర్పాటు అయినప్పుడు రూ.70 వేల కోట్ల అప్పు ఉంటే.. కేసీఆర్ హయాంలో అది రూ.7 లక్షల కోట్లకు పెరిగింది. మేము గ్యారెంటీలు ఇచ్చినప్పుడు రాష్ట్రానికి ఇంత అప్పు ఉందని తెలియదు. నెలకు రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తే.. అందులో రూ.13 వేల కోట్లు జీతాలు, అప్పులు చెల్లించడానికే సరిపోతోంది. మిగిలిన రూ.5 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మౌలిక వసతుల ప్రాజెక్టులపై కనీసం రూ.500 కోట్లు కూడా ఖర్చు పెట్టలేకపోతున్నామని" చెప్పారు.

## వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి నియోజకవర్గం స దాశివనగర్ మండలంలోని కల్వరాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 వసంతా లవజ్రోత్సవ వేడుకలతోపాటుపూర్వ విద్యా ర్థులఆత్మీయసమ్మేళనాన్నిశుక్రవారం పాఠ శాలలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరయ్యారుఈ సందర్భం గా ఆయన పూర్వవిద్యార్థులతో ఉపాధ్యా యులతో కలిసి స్నేహపూర్వకంగా సంభా షించి వారిఅనుభవాలను పంచుకున్నారు అనంతరం పూర్వ విద్యార్థుల సహకారం తో పాఠశాలలోఏర్పాటు చేసిననూతన కం ప్యూటర్ రూమ్‌ను తనచేతుల మీదుగా ప్రారంభించారు అనంతరంపాఠశాల విద్యా ర్థులతో మాట్లాడుతూ మౌలిక సదుపాయా లపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసు కున్నారు పాఠశాల అభివృద్ధికి అవసరమై నఅంశాలనుపరిశీలించిపాఠశాల అభివృద్ధి కి తనవంతు సహాయసహకారాలను అంది స్తానని హామీఇచ్చారుఈకార్యక్రమంలో పూ ర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్థు లు విద్యార్థులు పెద్దసంఖ్యలోపాల్గొని కా ర్యక్రమాన్ని విజయవంతంచేశారు

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై విచారణ..

పేర్కొంది. బేల్ సంస్థ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు తాము చేసిన ఆరోపణలను నిజం చేస్తున్నాయని నాగం తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ధర్మాసనానికి తెలిపారు. ప్రభుత్వ టెండర్‌లో మూడో వంతు కూడా బేల్ సంస్థకు చెల్లించలేదని అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు స్పష్టం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా బేల్ దాఖలు చేసిన అఫిడవిట్, దానికి నాగం ఫైల్ చేసిన రిజాయిండర్లను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు.

ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టులో మూడు పిటిషన్లు కొట్టివేశారని, మరికొన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ధర్మాసనానికి మేఘా సంస్థ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్కి తెలిపారు. కాగా, అక్రమాలు జరిగాయని స్పష్టంగా కనిపిస్తున్నందున వెంటనే స్వతంత్ర దర్యాప్తుకు ఆదేశించాలని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ విజ్ఞప్తి చేశారు. సవివరంగా వాదనలు విన్న తర్వాత స్వతంత్ర దర్యాప్తు అంశాన్ని నిర్ణయిస్తామని సీజేఐ పేర్కొన్నారు. వాదనల అనంతరం తదుపరి విచారణను మే 13 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేశారు.

## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు.
దిలీ అయిన అధికారుల వివరాలు..
కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం
అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు.
సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులువరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్‌నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్యరామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్‌ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మభువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్‌మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతననార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్‌కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్రసంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్

## జేఏసీ సభ్యులతో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు ఉద్యోగుల జెఎసితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధులు భట్టి విక్రమార్కకు పలు డిమాండ్లు చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను మంజూరు చేయాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని వారు కోరారు.జెఎసి ప్రతినిధుల డిమాండ్లకు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా% గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్స్ పెండింగ్ లో పెట్టి వెళ్లిందని అన్నారు.గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని%ొా% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు పదివేల కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించిందన్నారు.మిగిలి ఉన్న పెండింగ్ బిల్లులను రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన చెల్లిస్తాం అని హామీ ఇచ్చారు.గత పదేళ్లలో మీరు పడిన కష్టాలను పాదయాత్రలో నేను స్వయంగా చూశాను అని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని బరోసా ఇచ్చారు.



# చేపట్టిన అభివృద్ధి పనులను వానాకాలం లోపు పూర్తి చేయాలి....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7( అక్షరంన్యూస్)

చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను వానాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, బారుగూడెంలలో పర్యటించారు. ఆరెంపుల గ్రామంలో కోటి 76 లక్షల రూపాయలతో చేపట్టిన అరెంపుల సబ్ స్టేషన్ నుండి ముత్తగూడెం, శ్రీనగర్ కాలనీ రోడ్డు వయా నల్లచెరువు బీటీరోడ్డు నిర్మాణ పనులకు, బారుగూడెంలో 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బారుగూడెం నుంచి పోన్నెకల్ – ఆరెంపుల రోడ్డు వరకు 72 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ప్రస్తుతం మంజూరు చేసి ప్రారంభించిన పనులను రాబోయే వానాకాలం లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. గ్రామాలలో చేపట్టిన పనులు నాణ్యతతో ఉండాలని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన కొన్ని హామీలను అమలు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలు తెలుసుకుని వాటిని తీర్చేందుకు పనిచేస్తుందని అన్నారు. బారుగూడెం గ్రామానికి కోటి 75 లక్షల వరకు అభివృద్ధి పనులు చేపట్టామని, పాఠశాల అభివృద్ధి, త్రాగునీటి ట్యాంక్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని అన్నారు.

రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అమలు చేశామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ క్రమ పద్ధతిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మంత్రి అన్నారు .

అనంతరం మంత్రి (16) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణి పూర్తి..**

**మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం..**







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7( అక్షరంన్యూస్)

కూసుమంచి మండలంలో పర్యటించి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటిలి
ఋఋఋఋఋ–
కూసుమంచి, మార్చి– 07:
ఋఋఋఋఋ–
అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు.

ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు.

మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా తులం బంగారం కొద్దిగా సమయం పడుతుందని, అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తు పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ, రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.

పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో దేవుని దయతో ఇచ్చిన ప్రతి హామీ ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.

అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ యువ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించిన..రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)**

వికసిత భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి, జిల్లా స్థాయి పోటీలకు ఖమ్మంలో గల కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలను నోడల్ సెంటర్ గా ఎంపిక చేశారని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో గల 18– 25 సంవత్సరాల వరకు గల యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చుని, సంబంధించి మార్చి 9వ తేదీ వరకు మై భారత్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ చైర్మన్, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.వి. రమణారావు, జిల్లా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. శ్రీనివాస రావు, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఆఫీసర్ భానుచందర్, డా. ఎం. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి.

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**పంటలు ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా సాగునీటి సరఫరా చేయాలి..**

**నీటిపారుదల శాఖకు సంబంధించి మంజూరైన పనులను గ్రౌండ్ చేయాలి..**

**రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి..**

**మదనపల్లి మార్కెట్ రోడ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి..**

**ప్రత్యేక కార్యాచరణతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి..**

**కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు.

నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు.

భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు.

మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు.

పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇ లు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనే మాలక్ష్యం

**డప్పులప్రదర్శనకార్యక్రమాన్నివిజయవం తంచేయాలి**

**ఎంఆర్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్7/అక్షరం న్యూస్:**

ఎస్సీఏబిసిడివర్గీకరన సాధనేమాది గల లక్షమని ఈనెల 4 నుండి10వతేదీ వర కుచేపట్టి డప్పులప్రదర్శనకార్యక్రమాన్నివిజ యవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతిపద్మారావుఅన్నారు శుక్రవా రం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీ ఎ స్ ఏర్పాటుచేసినకార్యక్రమంలోఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయఅధ్యక్షుడుమందకృష్ణ మా దిగ ఆదేశాలమేరకు జస్టిస్ షమీంఅఖ్తర్ ఇ చ్చిన నివేదికలో ఉన్న లోపాలనుసరిదిద్ధిఎ స్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగవర్గం నుం డి ఇద్దరికి మంత్రివర్గంలో చోటు కల్పించాల ని అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షుడుశివానందంమాదిగనాగి రెడ్డిపేటమండలఅధ్యక్షుడుతోటసాయిలమాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆగమయ్యగుంటిగారిగోపాల్ సత్తికిష్టయ్య బక్కోళ్లసాయిలు తదితరులు పాల్గొన్నారు



# రేగళ్ల, పెద్దతండా గ్రామాలనుంచి సిపిఐలో చేరిన 50 కుటుంబాలు..

**ఏజెన్సీ ప్రజల వెన్నంటి వుండేది కమ్యూనిస్టు పార్టీనే..**
**గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి జరుగుతోంది..**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**





**భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / మార్చ్ 7 / అక్షరం న్యూస్ - :**
మండలపరిధిలోని రేగళ్ల, పెద్దతండా గ్రామాలకు చెందిన యాభై కుటుంబాల వారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సీపీలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని అహ్వానించిన అనంతరం ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మారుమూల ఏజెన్సీ గ్రామాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి అభివృద్ధి పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికె వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో అంతర్గ రోడ్లు, గ్రామీణ ప్రధాన రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని, పెండింగులో వున్నపనులకు త్వరలో మంజూరి లభిస్తుందని తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు ప్రారంబించాలని కూనంనేని అధికారులను ఆదేశించారని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలోని గిరిజనులకు అండగా ఉండి వారిపక్షాన అనేక పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టు పార్టీనేనని, గిరిజనుల సాగులో ప్రతి ఎకరాకు హక్కులు కల్పించడమే లక్ష్యంగా పోరాడి హక్కును సాధించి పెట్టామన్నారు. ఇండ్లు లేని పేదలకు పక్కాగృహాలు, అర్హులైన ప్రతి కుంటుంబానికి ప్రభుత్వ సంక్షేప పథకాలు అందేవరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో బరపటి రాంబాబు, ముక్కెర రమేష్, ముక్కెర రాంప్రసాద్, తూనెం సతీష్, రామగిరి గోపి, నన్య, మహంకాళి సందీప్, బాలిన రాజు, మాడెం బాలకృష్ణ, బానోత్ కిషన్, ధారావత్ మంగ్య,భానోత్ విఠల్, ధారావత్ శివ, భూక్య వీరన్న, భూక్యా వెంకటేష్, గంగరబోయిన వీరబాబు, సిక్కుల సాగర్, మేకల వెంకటేష్, భానోత్ నాగరాజు, భానోత్ గణేష్, భానోత్ దేవా, మేకల ప్రభయ్య, బానోత్ శత్రు, మేకల రాజబాబు, మేకల ఎల్లయ్య, పెద్ద బొమ్మ ప్రసాద్, లకావత్ మురళి, భుక్యా సుమన్, భూక్య రామదాస్, బుక్యా కిషన్, భూక్య రమేష్, నూనవత్ నర్సింగ్ తదితరులున్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కంటెం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎర్రయ్య, దేవరగట్ల రాంబాబు, మాడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీణాదరి పాఠశాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్)**
చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయినిలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అంతేకాకుండా, మహిళా ఉపాధ్యాయినిలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా, పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గుర్తించడానికి, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారని అన్నారు, నేడు పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాల్లో, సామాజిక సేవలో మరియు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు అని అన్నారు అంతేకాకుండా మహిళలు అంతరిక్షంలో కూడా తాను సైతం అంటూ పోటీ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగాభగలాముఖిపీఠంలోఅష్టమిపూజ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోని బీడీవర్కర్స్ కాలనీలోని ఆర్టీసీ బస్ డిపో పక్కన ఉన్న బగలాముఖి పీఠంలో శుక్రవారంఅమ్మవారిజన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఘనంగాఅష్టమిపూజ కార్యక్రమా న్ని నిర్వహించారుపీఠంనిర్వాహకులు క్రాం తి పటేల్ ఆధ్వర్యంలో ఉదయంనుండి వి విధ పండ్ల రసాలతో అభిషేకాలు అర్చనలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదా న కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భం గా పీఠంనిర్వాహకులు క్రాంతిపటేల్ మాట్లా డుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తె లిపారు ఈ పూజ కార్యక్రమానికిరాష్ట్రంలో నివివిధజిల్లాలమండలాలకుచెందినభక్తులతో పాటు రేవంత్ అప్ప సంతోష్ శైలేందర్ శివతో పాటు స్థానిక ప్రజలుభారీసంఖ్యలో పాల్గొన్నారు

# 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ..**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)**
కూసుమంచి : 6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వాలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ఫ్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన ...రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)**
శుక్రవారం ఎర్రుపాలెం మండలం జమలాపురం క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన వకుళ మాత కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి- 25 శాతం రాయితీ పొందండి

**చొప్పదండి/ కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్)**
ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకుని 25 శాతం రాయితీ పొందండని, దీనికి మార్చి 31చివరి తేదీ అని చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దీని గూర్చి వివరిస్తు చొప్పదండి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2020 సంవత్సరములో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులకు అనుమతిలేని లే-అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకు ఈ సదవకాశాన్ని కల్పించిందని, అనుమతి లేని లే-అవుట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కమీషనర్ తెలిపారు. మార్చి 31వ తేది లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25 శాతం రాయితీ కూడా ప్రకటించిందని, కావున, ఈ అవకాశం ను చొప్పదండి పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని కమీషనర్ తెలిపారు.

# పలు కుటుంబాలని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్)**
చొప్పదండి మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్యలు రెండు రోజుల క్రితం కరీంనగర్ లో ఆత్మహత్య చేసుకోగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం రోజున కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల చొప్పదండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగంపేట వాసి వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీఓస్ ఎల్లారెడ్డి తాలూకా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్:**
టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి తాలూ కా ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ అధ్యక్షుడు మ హిపాల్ అధ్యక్షతన అంతర్జాతీయమహిళా దినోత్సవకార్యక్రమాన్నిశుక్రవారం ఘనం గాఏర్పాటుచేశారుఈకార్యక్రమానికిముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ ఏడిరత్న సిడిపి ఓస్వరూప హాజరయ్యారు ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులందరికీ శాలువాలతోఘ నంగాసన్మానించి మెమోంటోలను అందజే శారు ఈకార్యక్రమంలో టీఎన్జీవో ఎల్లారెడ్డి అధ్యక్షుడు లచ్చిగారి మహిపాల్ కార్యదర్శి విశరణ్ కోశాధికారి యురవీందర్ వైస్ ప్రెసి డెంట్-%×% జిరాజాగౌడ్ వైస్ ప్రెసిడెంట్-%××% శ్రీ కాంత్ ఫస్ట్ ప్రెసిడెంట్ ఉమెన్ జె వసంత ల క్ష్మిజాయింట్ సెక్రెటరీ-%×%ఎన్ సంతోష్ రెడ్డి జా యింట్ సెక్రెటరీ-%××%అభినవ్ కుమార్ జాయిం ట్ సెక్రెటరీ ఉమెన్ డిస్వాతి ఆర్గనైజింగ్ సెక్ర టరీ పికృష్ణ పబ్లిక్ సెక్రెటరీ శంకరయ్య ఈసీ మెంబర్-%×% ప్రశాంత్ కుమార్ ఈసీ మెంబర్-%××% బిశారద ఈసీ మెంబర్-%××శ్రీ% శరత్ చంద్ర ప్ర సాద్ ఈసీ మెంబర్- %×ఎ% ఎం.రవీందర్ ము ఖిద్ తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు

# నల్లా నీరు కలుషితం గూర్చి మున్సిపల్ కమీషనర్ కి ఫిర్యాదు

**-ఫిర్యాదు చేసిన సామాజిక ఉద్యమకారుడు కొక్కుల రామ్ మోహన్**

చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణం లోని గణేష్ నగర్ లో సరఫరా అవుతున్న నల్లా నీళ్లు గత వారం రోజులుగా కలుషితం గా వస్తున్నాయని శుక్రవారం రోజున గణేష్ నగర్ కి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు కొక్కుల రామ్ మోహన్ చొప్పదండి మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు కి ఫిర్యాదు చేశారు.
గత వారం రోజులుగా గణేష్ నగర్ లో వస్తున్న కులాయి నీళ్లు కలుషితం గా వస్తూ బెల్లపు నీళ్ల రంగు లో వస్తున్నాయని, ఈ నీళ్లు తాగడం వలన గణేష్ నగర్ ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని, కావున స్వచ్చ మైన నీటిని సరఫరా చేయాలనీ ఫిర్యాదులో రామ్ మోహన్ పేర్కొన్నారు.




# నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరం న్యూస్:**
అంతర్జాతీయ మహిళా ది నోత్సవం సందర్భంగానేడుమండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీమండలమహిళాసంఘంఆధ్వర్యంలో మహిళా దినోత్సవకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంజరుగుతుందనికాంగ్రెస్ పార్టీ మం డల మహిళాఅధ్యక్షురాలు వాసవి గౌడ్ తె లిపారుశు క్రవారంవిలేకరులతో మాట్లాడు తూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదే శాలమేరకుఉదయం11గంటలకు ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలోమండలంలోనివివి ధ గ్రామాల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలకుసన్మాన కార్యక్రమం ఉంటుందని తె లిపారుఈ కార్యక్రమానికి ప్రతికాంగ్రెస్ పార్టీ మహిళాకార్యకర్తలుపెద్దసంఖ్యలోహాజరైకార్యక్రమాన్ని విజయవంతంచేయాలనికోరా రుస్థానికఎమ్మెల్యేమదన్మోహన్ రావుమహి ళలకు తాగునీటి కష్టాలనుదూరంచేసేందు కుగ్రామగ్రామానబోరుమోటర్లువేయించడం జరిగిందనిమహిళసాధికారతకోసంప్రభుత్వం అనేక చర్యలుతీసుకుంటుందని ఈ సందర్భంగాఆమెతెలిపారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురు మసాయిబాబాకాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయిబాబాఆశమొల్లతదితరులున్నారు

# కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర

**సింధు శర్మ ఇంటిలిజెన్స్ ఎస్పీగా బదిలీ**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 7/అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లా నూతన ఎ స్పీగా రాజేష్ చంద్ర నియమితులయ్యారు ఈ మేరకు ఉన్నతాధికారులు శుక్రవారం ఉ త్తర్వులు జారీచేశారు 2015 బ్యాచ్ కు చెం దిన రాజేష్ చంద్రరాచకొండ కమిషనరేట్ ప రిధిలోని యాదాద్రి భువనగిరి డిసిపిగా వి ధులను నిర్వహిస్తున్నారుతాజాగా ఆయన కు కామారెడ్డికి బదిలీ చేశారు ఇక్కడ18 నె లలకు పైగా ఎస్పీగా విధులు నిర్వహించిన సింధుశర్మ ఇంటిలిజెన్స్ ఎస్పీ గా బదిలీ అ య్యారు



# మహిళలు అన్ని రంగాలలో రాణించగలరు..

**గురుకుల డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ యం. సునీత, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. కళాశాలలో రోజువారీ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న మహిళలకు శాలువాలతో ఘన సన్మానం ..**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)**

మహిళలు అన్ని రంగాలలో రాణించగలరని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ యం. సునీత, సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కొన్ని సంవత్సరాలుగా రోజువారీ కూలీలుగా, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న పేద మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళలంతా సమానులే అని చాటి చెప్పారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థినులు ఎంతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు గొప్ప గొప్ప విజయాలు సాధించినటువంటి సావిత్రిబాయి పూలే, రమాబాయి అంబేద్కర్, మదర్ థెరిస్సా, ఝాన్సీ రుద్రమదేవి, చాకలి ఐలమ్మ ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము తదితర మహిళల విజయాల గురించి గొప్పగా తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ... ఎన్ని కష్టాలు ఎదురైనా ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కళాశాలలో కోలాహలంగా మహిళా దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో బిజెపి జిల్లా అధ్యక్షులు సతీష్ సమేతంగా



**ఓదెల/పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్)**

బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి హేమలత పెండ్లి రోజు సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు స్వామివారికి అర్చనలు అభిషేకలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం ఆలయ ఈవో బి సదయ్య భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికి శాలువాతో సన్మానం చేసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో పొత్కపల్లి యువ నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్ తో పాటు బిజెపి నాయకులుపాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి0 7:**

పంచా యతీ కార్యదర్శుల మండల కమిటీని మండల కేంద్రం లో శుక్రవారం ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. అధ్యకుడ ిగా ముసిపట్ల బాస్కర్, ఉపాధ్య కులుగా జి.సందీప్. పి.రామా జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా అంతగల్ల కుమారస్వామి. కోశాధికారిగా నీలం కవిత, గౌరవ అధ్యక్షులుగా కడవేరు జ్యోతి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా పుల్లూరి సంతోష్, ఎల్లంల దీపిక, నర్మెట శ్రీలత, సలహాదారులుగా గోపగాని సంధ్యారాణి, కొత్త శ్రీకాంత్, జి.క్రాంతి ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ముసిపట్ల భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు, తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## ఆశా వర్కర్ అకాల మరణం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నివాళి**



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 07:**

మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన ఆశ వర్కర్ సిహెచ్ మహేశ్వరి గుండెపోటుతో అకాల మరణం చెందింది.ఆశ వర్కర్ మరణ వార్త తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు శుక్రవారం నిడిగొండ గ్రామానికి చేరుకొని మహేశ్వరీ మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనం తరం అయన ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందాల్సిన డబ్బులు ఏమైనా ఉన్నట్టయితే తప్పకుండా అందుకు తగిన విదంగా తన తోడ్పాటును అందిస్తానని అయన తెలియ జేసారు.ఇలాంటి సమయంలోనే కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు.పరామర్శించిన వారిలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, సిహెచ్ఓ రామ్ కిషన్, సీసీ ప్రభాకర్,వైద్య సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 07:**

మండలంలోని కోమల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలిగా బి.లాస్య వ్యవహరించి చక్కని ప్రతిభను కనబర్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్రావు, ఉపాధ్యాయ లు మాధవి. పుష్ప, అన్నపూర్ణ, సంతోష్, సురేష్, కమలాకర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతం అవుతున్న ఇందిరమ్మ కాలనీ వాసులు

**నివాసం ఉంటున్న పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలి ఇవ్వాలి.**
**వర్షాకాలం వరదలతో మునగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.**
**సైడ్ డ్రైనేజ్, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి.**
**సమస్యల పరిష్కారానికి 12వ తేదీన మున్సిపాల్టీ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి.**
**ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన సిపిఎం బృందం**
**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 7 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీ వాసులు పలు రకాల సమస్యలతో సతమతం అవుతున్నారని, నివాసం ఉంటున్న వారికి ఇండ్ల స్థలాల పట్టాలు ప్రభుత్వం అందించలేదని, ఇంటి నెంబర్లు కేటాయించలేదని, ఇండ్లు ఆన్లైన్ లో నమోదు కాలేదని, వర్షాకాలం వస్తే వరదలతో కాలనీ మునిగి పోతుందని స్థానికులు సిపిఐ(ఎం) బృందం పర్యటన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ నాయకులు కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, గుడిమెట్ల మోహనరావు ఇందిరమ్మ కాలనీలో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రతి సంవత్సరం కాలనీ వరద ముంపుకు గురవుతుందని, వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాలకు తరలించడం, రెండు కేజీల బియ్యం, రెండు దుప్పట్లు ఇచ్చి అదికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. వరద నీరు ప్రవహించే వాగులో విపరీతంగా చెట్లు పెరిగాయని, వాగులో పెరిగిన చెట్లు తొలగించి పూడిక తెలియాలని, రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు అందక పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో నేలకున్న సమస్యలపై మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీన మున్సిపాలిటీ వద్ద జరుగు మహాధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాగేశ్వరరావు, సతీష్ గౌడ్, సతీష్ చారి, భూక్యా వెంకటేశ్వర్లు, రమేష్, ప్రసాద్, లక్ష్మి, మీరాబీ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న... తల్లాడ కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/ మార్చి 7 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన పాకాల పాటి వీరభద్రరావు రజిని దంపతుల కుమార్తె ఉషశ్రీ శ్రీకాంత్ ల వివాహం మహోత్సవం వైభవంగా జరిగింది. శుక్రవారం రాత్రి తల్లాడ పట్టణంలోని వెంకటగిరి క్రాస్ రోడ్ నందు గల ఆర్బి గార్డెన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అదే విధంగా బిల్లుపాడు గ్రామానికి చెందిన యింజం కృష్ణ అర్జున్ రావు విజయలక్ష్మి దంపతులకు కుమారుడు చిరంజీవి అనురాగ్ వివాహం సందర్భంగా నూతన వరుడు ను అక్షింతలేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, పైడిపల్లి రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, గోవింద్ శ్రీను, రాయల తిరుమలయ్య, సామినేని రామప్పారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, వారాల అజయ్, జమాల్ షేక్, బుజ్జిబాబు, కాపా మహేష్, గుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా7 (అక్షరంన్యూస్)**

మార్పు స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు దంపతుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలను వృద్ధ ఆశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైరా మండలం గొల్లపూడి గ్రామం వృద్దుల విశ్వస వసతి గృహంలోని వృద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వృద్ధులు మన వారసత్వ సంపదని, తల్లితండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించటం, ఆదరించడం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్దులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, గొల్లపూడి వృద్దుల విశ్వాస వసతి గృహము ఇంచార్జీ పాల్, జ్యోతి, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలి..

**భూపాలపల్లి పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు**
**తల్లి శీలం సరస్వతి జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నుల పంపిణీ చేసిన...డిపిఆర్ఓ శ్రీనివాసరావు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)**

చదువు ద్వారానే సమాజంలో గౌరవం పెరుగుతుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా, కల్లూరు స్థానికుడైన శీలం శ్రీనివాసరావు ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్నారు. శుక్రవారం తన తల్లి శీలం సరస్వతి జ్ఞాపకార్థంతో పాటు తాను చదువుకున్న బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్స్, పెన్నులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా శీలం శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రతి విద్యార్థికి గోల్ ఉండాలని, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనండి వాటిని సాకారం చేసుకోవడంకోసం కృషి చేయాలని సూచించిన ప్రకారం ప్రతి విద్యార్థి తన లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సమాజంలో చదువే మనిషికి గౌరవాన్ని తెచ్చిపెడుతోందన్నారు. తన తల్లిదండ్రులు కూలిపనులు చేసి తనను ఎంతో గొప్పగా చదివించారని, అలా చదువుకోవడం వల్లనే నేడు జిల్లా అధికారిని అయ్యానని అన్నారు. ప్రతిఒక్కరు తల్లితండ్రులును, గురువులను, సమాజాన్ని గౌరవించి మంచి విద్యార్థులుగా ఎదగాలని, తద్వారా మన సమాజానికి సేవలు అందించాలని సూచించారు. పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్కే మౌలాలి మాట్లాడుతూ... విద్యార్థి ప్రగతికి 10వ తరగతి తొలి పట్టా అని, విద్య మాత్రమే మనిషిని ఉన్నత స్థాయికి చేర్చగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు యాలాద్రి, రాము, వరక రామారావు, ఉబ్బన బాబురావు, జల్దీ రామకృష్ణపాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 07 / అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఈవీఎం గోడౌన్ లో ఈవీఎం మిషన్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సిబ్బందికి సూచించారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు. మూడు నెలల్లో కొసరి జరిగే సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, పలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# క్రీడలతో మానసిక దృఢత్వం పెంపొందుతుంది

## రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 07 అక్షరం న్యూస్:** ప్రతి విద్యార్థి నిత్యం ఏదో ఒక ఆటను ఆడాలని దీంతో శారీరకంగానే కాకుండా మానసికంగా దృఢత్వం పెంపొందుతుందని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడామైదానంలో జరుగుతున్న బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో వరంగల్ కు

చెందిన వాగ్దేవి (జెఎన్టియు) ఇంజనీరింగ్ కళాశాల గ్రూపు బి విజేతగా నిలిచి సెమీఫైనల్కు అర్హత సాధించింది. ఆడిన రెండు మ్యాచ్లోను గెలిచి సెమిఫైనల్కు చేరుకుంది. ఉదయం జరిగిన మ్యాచ్లో వరంగల్ కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల కరీంనగర్ కు చెందిన వాగేశ్వరీపై సునాయసంగా గెలిచింది. వాగ్దేవి 128 పరుగులు చేసింది. కోట్టే రాకేశ్ 34, బండారు అభినయ్ 30 పరుగులు చేయగా వినయ్ రెండు వికెట్లు తీశారు. వాగేశ్వరీ కేవలం 51 పరుగులు చేసి ఓటమి పాలయింది. కళ్యాణ్ 4, అభినయ్ 3 వికెట్లు తీశారు. వాగ్దేవికి చెందిన అభినయ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికయ్యాడు. రెండవ మ్యాచ్లో వాగేశ్వరీని హుజురాబాద్ కిట్స్ ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ 7 వికెట్లకు 163 పరుగులు చేసింది. కె రాంచరణ్ 40, సాయి 38 పరుగులు చేయగా ఫర్యాన్ 2 వికెట్లు తీశారు. అనంతరం వాగేశ్వరి 131 పరుగులే చేసింది. సాయి 3, వంశీ 2 వికెట్లు తీశారు. సాయి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా ఎంపికయ్యారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కిట్స్ కేవలం 66 పరుగులే చేసింది. సాయి 25 పరుగులు చేయగా అజ్రెడ్డి 4, అభినయ్ 3, కళ్యాణ్ 3 వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి 3 వికెట్లు కొల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రాకేశ్ 30 పరుగులు చేయగా వంశీ రెండు వికెట్లు తీశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా అజత్రెడ్డి ఎంపికయ్యాడు. బహుమతి ప్రదానానికి రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ హాజరై బహుమతులు అందించారు. ప్రతి విద్యార్థి నిత్యం ఏదో ఒక ఆటను ఆడాలన్నారు. దీంతో శారీరకంగానే కాకుండా మానసికంగా ధృడంగా ఉంటారన్నారు. క్రమశిక్షణ అలవరుతుందన్నారు. ముఖ్యంగా పోటీతత్వం ఏర్పడి భవిష్యత్తులో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

## డాక్టర్ ఆలపాటి



**శేరిలింగంపల్లి మార్చి 7 అక్షరం ప్రతినిధి**

మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రపంచ ప్రఖ్యాతి మోటివేషనల్ స్పీకర్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్ వి ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన , ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిని కి చందానగర్ ,హుడా కాలనీలో ఆదర్శ మహిళ అవార్డును ప్రధానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు. జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ,సినీ గాయకుడు రవి వర్మ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, అంకితభావం అవసరమన్నారు. అన్నీ ఉన్నా జీవితంలో ఏమి సాధించలేని మహిళలు ఎందరో ఉన్నారని వారందరికీ. భిన్నంగా సుభాషిణి ఏడుపదుల ఏళ్ళు నిండినా ఎందరికో ఉపాది కల్పించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయురాలు, ప్రముఖ పారిశ్రామికవేత్త, మేచినేని సుభాషిణికి శేరిలింగంపల్లి రచయితల సంఘం, తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ అవార్డు ను డాక్టర్ ఆలపాటి, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ కవులు వసీరా, పత్తిపాక సురేందర్, శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా, కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ, కుటుంబ సభ్యులు వేణు, కీర్తన పాల్గొన్నారు.

## ఎన్ టి పి స అన్నపూర్ణ కాలనీలో పేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి కి చెందిన నిరుపేద యువతి కరుణ పెళ్లి మార్చి 12 న జరుగుతున్నందువల్ల అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్,.. వెల్ది కవిత అనంత రాములు ఆధ్వర్యంలో అమ్మాయి వివాహానికి అక్షరాల 15? వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలోఅనిల్ చారి పెద్దపల్లి నివాసులు, 10,000?కవిత అనంతరాములు 5,000 రూపాయలు నగదు రూపంలో ఇవ్వడం జరిగింది.మీరు కూడా ఎవరికైనా తోచినంత 100,? 200 ?ఎంత అయినా పర్వాలేదు మీరు ఆ అమ్మాయి వివాహానికి సహాయం చేయగలరని కోరుచున్నాము. పేదింటి అమ్మాయి వివాహానికి సహాయం చేయడం సంతోషంగా ఉంది అని ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్ది కవిత అనంతరాములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అయిత శివకుమార్ , గోలివాడ చంద్రకళ , అనంత రాములు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహణ



**పెద్దపల్లి టౌన్ మార్చి 07 అక్షరం న్యూస్**

లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యాశాల రేకుర్తి వారి సౌజన్యంతో శుక్రవారం రోజున ఉదయం 10 గం. ల నుండి మ.2.00 గం. వరకు పెద్దపల్లి అమర్ చంద్ కల్యాణమంటపం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరం విజయవంతం అయినట్లు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేశ్ తెలిపారు లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యాశాల రేకుర్తి చైర్మన్ లయన్ కొండా వేణు మూర్తి పీడీజీ మరియు వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ పీడీజీ వారి సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో 106 మంది కి పైగా హాజరైనారు కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 77 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి వారిలోనుండి 47 మందిని మొదటి విడతగా బస్సులో రేకుర్తి నేత్ర వైద్యాశాల కు పంపించి వారికి ఆపరేషన్ చేయించబడునని తెలిపారు.

ఇట్టి కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యాశాల రేకుర్తి చైర్మన్ లయన్ కొండా వేణు మూర్తి పీడీజీ మరియు వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ పీడీజీ కి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి ఉచిత నేత్ర వైద్య శిభిరానికి హాజరైనా 150 మందికి మరియు వారి సహాయకులకు లయన్ వేల్పుల ప్రశాంతి యూఎస్ఏ రమేశ్ ఆర్థిక సహాయం తో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడినది ఈ క్యాంపు లో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది సమ్మి తో పాటు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేశ్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్ జాయింట్ సెక్రెటరి లయన్ కళాషికం మహేందర్ రావు క్లబ్ సీనియర్ లయన్ కావేటి రాజగోపాల్ లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి లయన్ రేకులపల్లి శశాంక లయన్ చంద శ్రీనివాస్ లయన్ కటారి విజిత్ సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డీసీపీగా పి. కర్ణాకర్



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్**

పెద్దపల్లి డిప్యూటి కమిషన్ ఆఫ్ పోలీస్ గా పి కర్ణకర్ ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతకుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ డిసిపిగా పనిచేస్తున్న చేతనను మహిళా విభాగం రక్షణ శాఖ ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడాదిన్నరకు పైగా పెద్దపల్లి డిసిపి గా పనిచేసిన చేతన ఎన్నికలను ఇతర కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించిన చేతన బదిలీపట్ల జిల్లా ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రపతి భవన్ లో రాఘవపూర్ ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన



**పెద్దపల్లి రూరల్ మార్చి 7 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు వివిధతక అమృత్ మహోత్సవం లో భాగంగా న్యూ ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహించిన ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒగ్గు డోలు ప్రదర్శన కు రాఘవాపూర్ కుంట సదయ్య ఒగ్గు డోలు కళాబృందం తమ బృందంతో కళా నైపుణ్యతను ప్రదర్శించారు. మార్చి 6 నుండి 9 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో రాఘవపూర్ ఒగ్గు డోలు కళాకారులకు ఆహ్వానం అందినట్లు బృందం సభ్యులు కుంట సదయ్య పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో తమ బృందం పాల్గొని ఒగ్గు డోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. బృందం సభ్యులలో కుంట సదయ్య, కుంట రాజ్ కుమార్,కె. సదయ్య, కుంట రమేష్ తో పలువురు బృంద సభ్యులు వెళ్లారు.

## గబ్బెట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మార్చి 07:**

మండలంలోని గబ్బెట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పండుగ వాతావరణం కనిపించింది. ఒకేరోజు మూడు ఉత్సాహాలను నిర్వహించడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో 5వ తరగతికి చెందిన రిచిత్ జిల్లా విద్యాశాఖ అధికారిగా, మండల విద్యాశాఖ అధికారిగా అక్షిత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా అర్చన తదితర విద్యార్థులు పాల్గొన్నారు. 317 జీవో ప్రకారం బదిలీపై వెళ్లిన సునీత అనే మహిళ ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను, అంగన్వాడి టీచర్ అంజమ్మతో పాటు మధ్యాహ్న భోజనం చేసి పెట్టే స్వప్న, శిరీషను, పారిశుద్ధ్య మహిళా కార్మికురాలు ఎల్లమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునంద, ఉపాధ్యాయులు తామసమ్మ, ఉమాదేవి, నరేష్, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, యాదయ్య, కవిత, వీణ, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు

## మదినగూడ లో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు.



**శేరిలింగంపల్లి మార్చి 7 అక్షరం ప్రతినిధి**

మియాపూర్ మదినగూడ లోని అమ్మ భగవాన్ ఆలయంలో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కొరిపల్లి రాఘవరావు, సంధ్యాదేవి దంపతులు తొలి పూజ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భజనలు ప్రత్యేక పూజలతో పాటు పాదుకాభిషేకం, అన్నదానం, ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివ కార్యక్రమాల్లో అనాధ ఆశ్రమానికి బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. అరవింద్ దాసాజీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నపూర్ణ తులసి రాజా రవీందర్ తారక్ రఘు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పెద్దపల్లి డీసీపీగా పి. కర్ణాకర్



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్**

పెద్దపల్లి డిప్యూటి కమిషన్ ఆఫ్ పోలీస్ గా పి కర్ణకర్ ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతకుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ డిసిపిగా పనిచేస్తున్న చేతనను మహిళా విభాగం రక్షణ శాఖ ఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడాదిన్నరకు పైగా పెద్దపల్లి డిసిపి గా పనిచేసిన చేతన ఎన్నికలను ఇతర కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించిన చేతన బదిలీపట్ల జిల్లా ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## మద్నూర్ తహసీల్ కార్యాలయంలో మహిళ దినోత్సవం



**మద్నూర్ /మార్చ్ 07(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మహిళల సాధికారతకు విద్య మూలస్తంభం. చదువుతోనే బాలికల ఉన్నతికి మార్గం సాధ్యమవుతుందనీ. ఆడ పిల్లల శ్రేయస్సు, వారి విద్య పట్ల ప్రాముఖ్యత ప్రతి తల్లి తండ్రి తెలుసుకుని ఆడ పిల్లలను(మహిళలను) గౌరవిద్దాం ఎదగనిద్దాం అని మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్ తెలిపారు. మార్చ్ 8న ప్రపంచ మహిళ దినోత్సవం ను పురస్కరించుకుని శుక్రవారం మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ కస్తూరి కావేరి నీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ముజిబ్ మాట్లాడుతూ నేడు చాలా రంగాలలో మహిళల ప్రాధాన్యత పెరిగిందని, పురుషుల కంటే మహిళలు ఏం తక్కువ కాదు అన్నట్లు అంతర్జాతీయ వేదికల మీద ఓలంపిక్ క్రీడలలో కూడా మహిళల ప్రాధాన్యత పెరిగిందని ఎన్నో పథకాలు తీసుకు వచ్చారని అన్నారు. చదువుల్లో, ఉద్యోగాలలో , వ్యాపార రంగాలలో , క్రీడలలో, అంతరిక్షంలో ఎక్కడైనా మహిళల పాత్ర లేనిది ఏది లేదని కొనియాడారు. అలాంటి ఆడపిల్లలను చిన్నతనం నుండి చదివించి, ఉన్న అవకాశాలను దక్కించుకునేల తల్లి తండ్రులు ఆడ పిల్లలను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ముందస్తుగా మండల మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 07 అక్షరం న్యూస్ :**
రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలకు ఆటల పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శైలజా రాణి, ఎంపీవో ఉమేష్ , మౌనిక, టీ ఎ లు అఖిల, సుప్రియ, పంచాయతీ కార్యదర్శులు ఈపన్ ఆర్గనైజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డీజే సౌండ్స్ ఉపయోగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

### -రామగిరి ఎస్సై చంద్రకుమార్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 07 అక్షరం న్యూస్:**
రామగుండం కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్స్ ఉపయోగించడం పై నిషేధం ఉన్నప్పటికీ రామగిరి మండల పరిధిలో పెళ్లి బరాత్ లకి ర్యాలీలు ఇతర కార్యక్రమాలకు డిజె సౌండ్స్ ఉపయోగిస్తూ శబ్ద కాలుష్యం మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న డీజే నిర్వాహకులను రామగిరి ఎస్సై చంద్రకుమార్ శుక్రవారం రామగిరి తహసిల్దార్ బి సుమన్ ముందర సత్ప్రవర్తన గురించి బైండోవర్ చేయడం జరిగింది. ఈ విధంగా డిజె సౌండ్స్ ఉపయోగించడం వల్ల వృద్ధులు,గుండె జబ్బులు గల వారికి, చిన్నపిల్లలకి ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ప్రస్తుతం నడుస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలు అదేవిధంగా రానున్న రోజుల్లో జరగనున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో సెంటినరీ కాలనీ మరియు వివిధ గ్రామాల్లో గల డీజే సాంగ్స్ నిర్వాహకులను శుక్రవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ చేసి తహసిల్దార్ ముందర బైండోవర్ చేయడం జరిగింది. ఈ విధంగా ఎవరైనా చట్ట విరుద్ధంగా డీజే సౌండ్స్ ఉపయోగించినట్లయితే నిర్వహకులపై అదే విధంగా ఉపయోగించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని, డీజే లను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు


## పల్లె దావఖానకు కుర్చీలు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 07 అక్షరం న్యూస్:**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య శుక్రవారం దావకాన సిబ్బంది రోగుల సౌకర్యార్థం పల్లె దవాఖానకు కుర్చీలు అందీయడం. కుర్చీలు బౌకరణ చేసిన సందర్భంగా సర్పంచ్ కి పలువురు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రంలో లో హాస్పటల్ సిబ్బంది ఎమ్ ఎల్ ఎచ్ పి రూప ఏ ఎన్ ఎం స్వరూప గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూనారం రైల్వే ఓవర్ వంతెన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

..... పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ..... ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎంపీ



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్**
పెద్దపల్లి నుండి కూనారం వెళ్లే రైల్వే ఓవర్ వంతెన నిర్మాణ పనులు త్వరితగతను పూర్తి అయ్యేవిధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశించారు. పెద్దపల్లి నుండి కూనారం వెళ్లే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, పనులను వేగవంతం చేయాలని రైల్వే అధికారులకు శరవాణి ద్వారా సందేశాలు పంపి తగిన సూచనలు చేశారు. అధికారులతో మాట్లాడిన ఎంపీ, బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలనిలిలి ఆదేశించారు. ప్రజలకు ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా సమయపాలనకు కట్టుబడి ఉండాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు...

# త్వరలో సఖీ కేంద్రం భవనం ప్రారంభించాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### పాత ఆసుపత్రి భవనం కూల్చివేతకు పటిష్ట కార్యాచరణ
### మానసిక దివ్యాంగులకు అందించే సహాయం పై నివేదిక తయారు చేయాలి
### పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-07 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని, సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను, బండారికుంట లోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని, జూనియర్ కళాశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పెద్దపల్లిలోని బండారి కుంటలో ఉన్న మానసిక దివ్యాంగుల కేంద్రంలో వారికి అవసరమైన వసతులు కల్పించాలని, ప్రభుత్వం తరపు నుంచి అందించే సహాయ కార్యక్రమాలపై నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు, పరీక్ష హాల్ లోకి విద్యార్థులను అనుమతించే ముందు ప్రాపర్ గా చెక్ చేస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని,పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఆహారం, రోగులకు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలు సిస్టంలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లిఅత్యాచారానికి గురైన దళిత మహిళ ఆశా వర్కర్ కు న్యాయం చేయాలని ప్లకార్డులతో ఎన్టిపిసిలో సిఐటియు నిరసన




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
జగిత్యాల జిల్లా ఒడ్డే లింగాపూర్ గ్రామంలో విధులు నిర్వహించుకుని ఇంటికి వెళ్తున్న దళిత మహిళా ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితుడిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠినంగా శిక్షించాలని శుక్రవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి మరియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గత 18 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న దళిత మహిళా ఆశా వర్కర్ జగిత్యాల జిల్లా వడ్డే లింగాపూర్ వద్ద తన విధులు నిర్వర్తించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆమెను బలవంతంగా ఎత్తుకు వెళ్లి బలాత్కారం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠినంగా శిక్షించాలని, బాధిత నిరుపేద దళిత మహిళ కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు ఇకముందు జరగకుండా పోలీసు యంత్రాంగం తగిన భద్రత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ, కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్, సునీత, %ూ% లక్ష్మణ్, లక్ష్మయ్య రాణి, దేవమ్మ, సమ్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 12న జాబ్ మేళా నిర్వాహన

### .. జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -07 అక్షరం న్యూస్**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని పే టీఎం సర్వీస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 12న బుధవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేటీఎం సర్వీస్ సంస్థలో 30 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్ట్ కు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 4 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 12న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7013188805, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలి
తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ట్రాక్టర్ల ద్వారా సేకరించాలి
మురికి కాల్వలను శుభ్రం చేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు
పన్నులు 100 శాతం వసూలు ప్రత్యేక కార్యాచరణ
త్రాగునీరు పైప్ లైన్ లీకేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి
ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-07 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లాలోని అన్ని గ్రామాలలో మార్చి 10 నుంచి 14 వరకు ఐదు రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించేందుకు మార్చి 10 నుంచి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా పంచాయతీ డాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని అన్నారు.గ్రామంలోని కాలేజ్ స్థలాల్లో ప్లాస్టిక్ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని అన్నారు. గ్రామాలలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, కాలేజ్ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు అయ్యే ఖర్చు సదరు స్థలం యజమాని నుంచి వసూలు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ నీటి ప్రవాహకానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక నర్సరీ క్రీడా ప్రాంగణాలను శుభ్రంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను ,ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మార్చి 15 లోపు 100% వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామంలోని అన్ని వార్డులలో ఫాగ్గింగ్ చేయించాలని, మాంసాహారం విక్రయించే దుకాణాలలో తాజా వస్తువులు మాత్రమే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నీటి ట్యాంకులను రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ను అందరూ ఎంపీఓలు, ఎంపీడీవోలు, డి ఎల్ పి ఓ లు,డిపిఓ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## చెత్తను బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించే సహకరించండి...

### డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించేందుకు చెత్తను బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించి సహకరించాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి కోరారు. ఎన్ టి పి సి మేడి పల్లి చౌరస్తా తదితర ప్రాంతలలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 పై ఇంటింటికీ అవగాహన కల్పించే కార్యక్రమాన్ని రామగుండం నగర పాలక సంస్థ , మెప్మా విభాగాల సిబ్బంది ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇంటి వద్ద నే తడి చెత్త , పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. హెూమ్ క%శీ%పోస్టింగ్ విధానంలో తడి చెత్త నుండి ఎరువు తయారు చేసుకొని మొక్కల పోషణకు ఉపయోగించుకోవాలని సూచించారు. పొడి చెత్త ను మున్సిపల్ వాహనాలకు అందిస్తే డ్రై రీసోర్స్ సెంటర్ లేదా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ సంధర్భంగా వాడ వాడలా తిరుగుతూ స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , వార్డు అధికారులు మహేందర్ , అభినవ్ , శ్యామ్ కుమార్ , అజయ్ కుమార్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , సూపర్ వైజర్ రాజా బాబు , మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.

# కాకరకాయ పేరు చెప్పగానే చాలామంది విసుక్కుంటారు



చేదుగా ఉండడం వల్ల వాటిని తినేందుకు ఇష్టపడరు.కానీ ఇందులో శరీరానికి కావాల్సిన చాలా రకాల పోషక విలువలు లభిస్తాయి. కాబట్టి వాటిని తినడం వల్ల శరీరానికి కాపర్, విటమిన్ బి, ఆమ్లాలు, అసంతృప్తి కొవ్వులు లభిస్తాయి. ముఖ్యంగా కాకరకాయలను చలికాలంలో ఆహారంలో ఎక్కువగా వినియోగిస్తే వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ వైరల్, యాంటీ బయోటెక్ గుణాలు అంటువ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడేందుకు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి చలికాలంలో ఎక్కువగా ఆహారంలో కాకరకాయలు వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**కాకరకాయ ప్రయోజనాలు:**

1. వాతావరణంలో మార్పుల కారణంగా శరీరంలో కూడా మార్పులు సంభవించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా మధుమేహంతో బాధపడుతున్న వారికి వాతావరణంలో తేమ కారణంగా షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఈ సీజన్ లో వీరు తప్పకుండా శరీరంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. షుగర్ లెవెల్స్ నియంత్రించుకోవడానికి కాకరతో తయారుచేసిన రసాన్ని తీసుకోవాలి. ఇలా చలికాలంలో క్రమం తప్పకుండా ఈ రసాన్ని తీసుకోవడం వల్ల రక్తంలోని చక్కెర పరిమాణాలు సులభంగా తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలోని ఐరన్ లోపం కూడా దూరమవుతుంది. 2. వివిధ ఆహార పలవాట్ల వల్ల చాలామందిలో చెడు కొలస్ట్రాల్ విచ్చలవిడిగా పెరిగిపోతోంది. దీని కారణంగా ఊబకాయం జీర్ణక్రియ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంకొందరిలో కాలేయం కూడా దెబ్బతింటోంది. అయితే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టడానికి కాకర రసం సహాయప డుతుంది. ఇందులో ఉండే గుణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచి పై వ్యాధుల నుంచి సులభంగా ఉపశమనం కలిగిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో వచ్చే అంటూ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించేందుకు సహాయపడుతుంది. 3. చలికాలంలో వాతావరణంలో తేమ పరిమాణాల్లో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. చర్మం పొడిబారడం ఇతర అంటూ వ్యాధులు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ క్రమంలో ఎన్ని జాగ్రత్తలు పాటించిన వాటి భారీనా పడక తప్పదు. కాబట్టి జాగ్రత్తలు పాటిస్తూనే ఇంటి చిట్కాల నుంచి ఉపశమనం పొందడం చాలా మంచిది. అంటువ్యాధులు, చర్మ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి కాకర రసం కీలకపాత్ర పోషిస్తుంది. ఇది దెబ్బతిన్న చర్మాన్ని కూడా రిపేర్ చేయడానికి సహాయపడుతుంది.

# ఫ్రీజర్‌లో పెట్టకూడని ముఖ్యమైన వస్తువులు ఇవే..!!



మర్చిపోయి కూడా పెట్టొద్దు..

మనలో చాలా మంది కావాల్సిన ఆహారపదార్థలు, వస్తువులు చౌకగా లభిస్తున్నాయంటే.. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటారు. అయితే, కరోనా అనంతర కాలంలో చాలా మందిలో ఇలా కొనుగోలు, నిల్వ చేసే అలవాటు పెరిగింది.దీని ప్రకారం, వివిధ కంపెనీలు పెద్ద నిల్వ స్థలంతో ఫ్రిజ్ ఫ్రీజర్‌లను తయారు చేసి సరఫరా చేస్తున్నాయి. దీని వల్ల జనాలు కూడా కావాల్సినవన్నీ ఎక్కువ మొత్తంలో కొని ఫ్రీజర్ పెట్టేసుకుంటుంటారు. అయితే, ఫ్రీజర్ లో ఏ వస్తువులు పెట్టాలి, ఏది పెట్టకూడదు అనే విషయంలో చాలా మందికి స్పష్టత రావడం లేదు. కాబట్టి ఫ్రీజర్‌లో నిల్వ చేయగల ఉత్పత్తుల గురించి వివరంగా తెలుసుకుందాం..పాల ఉత్పత్తులు..మన ఇళ్లలో పాలను లీటర్లలో కొంటాం. కానీ చాలా మంది దీనిని ఫ్రీజర్ దిగువన ఉన్న ట్రేలో ఉంచుతారు. కానీ అది ఫ్రీజర్ క్రింద ఉన్నందున, పాలు, పాల ఉత్పత్తులు సులభంగా స్తంభింపజేస్తాయి. వీటిని తింటే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి వాటిని ఎక్కువ సమయం ఫ్రీజర్‌లో ఉంచకుండా చూసుకోండి. పండ్లు ..ఫ్రిజ్‌లో పండ్లను ఎప్పుడూ నిల్వ చేయవద్దు. అలాగే, ఫ్రీజర్ దగ్గర ట్రేలో పెట్టకూడదు. అవి మంచులో గడ్డకట్టినట్లయితే, పండ్ల నుండి మనకు లభించాల్సిన పోషకాలు ఏవీ లభించవు. అదేవిధంగా, పండు పై భాగాల రుచి కూడా మారుతుంది. ఎండుద్రాక్ష, అంజీర్, నారింజ మొదలైనవి కావాలనుకుంటే ఫ్రీజర్‌లో ఉంచవచ్చు.సాస్..నేడు వివిధ భారతీయ వంటకాల్లో సాస్‌లు వ్యాపించాయి. టొమాటో సాస్, చిల్లీ సాస్ లేకుండా వంట పూర్తి కాదు. అందుకే సాస్ బాటిల్ కొని ఫ్రిజ్ లో భద్రపరచడం చాలామందికి అలవాటు. కానీ, సాస్‌లను శీతలీకరించడం వల్ల వాటి షెల్ఫ్ జీవితాన్ని పొడిగించదు. కాబట్టి ఫ్రీజర్‌లో ఉంచడం వల్ల ప్రయోజనం ఉండదు. బహుశా అంతకు మించి ఫ్రీజర్ లో పెడితే ఆ మిక్స్ డ్ పదార్థాలు విడిపోయి ఆరోగ్యానికి ప్రమాదంగా మారే అవకాశం ఉంది.పాకెట్ వస్తువులు..బ్యాగ్డ్ కాఫీ, నూడుల్స్ వంటి ఆహారాలను ఎప్పుడూ ఫ్రీజర్‌లో ఉంచకూడదు. కాఫీ పొడి ప్యాకెట్‌ను ఫ్రీజర్‌లో ఉంచడం వల్ల దాని రుచి మారుతుంది. వాసన ఉండదు. మీరు ఇన్‌స్టంట్ కాఫీ పౌడర్‌లో వేస్తే, అది చాలా చిన్నది. ఇది ఘనీభవిస్తుంది. గడ్డకట్టుకుపోతుంది.. పనికిరాకుండా పోతుంది. అదేవిధంగా ఫ్రీజర్‌లో ఉంచిన నూడిల్స్ ఉత్పత్తులు చల్లబడి మృదువుగా మారుతాయి. దాన్ని కూడా ఉపయోగించలేరు.ధాన్యాలు..కొంతమంది ఫ్రైజ్‌లో వేయించిన పదార్థాలు, తృణధాన్యాలు ఉంచడం మనం చూశాం. కాబట్టి ప్రమాదం లేనప్పటికీ, ఆ పదార్థాల కరకరలాడే రుచి పూర్తిగా పోతుంది. అలాగే ఫ్రీజర్ లో నుంచి బయటకు తీసిన వెంటనే ఉడికించకూడదు. పదార్థాలు గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత వండడానికి, తినడానికి ఉపయోగించాలి. పైన పేర్కొన్న వస్తువులే కాకుండా, ఫ్రీజర్‌లో ఉంచే వస్తువులు ఇక్కడ ఉన్నాయి. ఆకుకూరలు, ఫైబర్ అధికంగా ఉండే కాలీఫ్లవర్, బెల్ పెప్పర్స్, మాంసాలు, పసుపు, సాల్టెడ్ చేపలను ఉదారంగా ఫ్రీజర్‌లో ఉంచవచ్చు. అదేవిధంగా చాలా మంది అల్లం గ్రైండ్ చేసి ఫ్రీజర్‌లో భద్రపరుచుకుంటారు. వీలైతే 7 రోజుల్లోగా ఖాళీ చేయండి. ဂ

# ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మా ఐపీఓ ప్రారంభం.. పూర్తి వివరాలివే..




దిల్లీ: ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపీఓ ప్రారంభమైంది. ఆగస్టు 1 వరకు మదుపర్లు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఐపీఓ షేరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.రూ.680 కోట్ల విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపీఓలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచింది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపీఓలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని పేర్కొంది.పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేశాయి.

ఐపీఓ పరిమాణంలో 75 శాతం అర్హత గల సంస్థాగత మదుపర్లు , 15 శాతం సంస్థాగతేతర మదుపర్లు, మిగిలిన 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. మదుపర్లు రూ.14,938తో కనీసం 22 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, యాంబిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కంపెనీ ఐపీఓకి లీడ్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాను 2004లో ఏర్పాటుచేశారు. ఇది ఒక 'కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ సంస్థ'. భారత్ సహా విదేశీ కంపెనీలకు ఇది వివిధ రకాల ఫార్మా ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అలెంబిక్ ఫార్మా, ఆల్కెమ్ లేబోరేటరీస్, సిప్లా, డాబర్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెటిరో హెల్త్‌కేర్, ఇప్కా ల్యాబ్స్, మ్యాన్‌కైండ్ ఫార్మా, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్, మైక్రో ల్యాబ్స్, మైలన్ ఫార్మా, నాట్కో ఫార్మా, సన్ ఫార్మా, అమిషీ కన్జ్యూమర్ టెక్ (ది మమ్స్ కంపెనీ) వంటి కంపెనీలు ఏకమ్స్ ఫార్మా క్లయింట్ల జాబితాలో ఉన్నాయి.




## ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు..

## సెన్సెక్స్ ఏ 81,320




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:24 గంటల సమయంలో సెన్సెక్స్ 62 పాయింట్లు నష్టపోయి 81,320 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 5 పాయింట్లు కోల్పోయి 24,830 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.73 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటన్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్ అండ్ టీ, టాటా స్టీల్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, ఎం అండ్ ఎం, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. ఆసియా మార్కెట్లు నేడు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 79.45 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,475 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.5,666 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు.

## హల్దీరామ్స్‌లో 51% వాటాకు బ్లాక్‌స్టోన్ రూ.40,000 కోట్ల బిడ్!

దేశీయ చిరుతిళ్ల ఉత్పత్తి సంస్థ హల్దీరామ్స్‌లో వాటా కొనుగోలు కోసం బ్లాక్‌స్టోన్ కొత్త ఆఫర్‌తో ముందుకు రావొచ్చని తెలుస్తోంది. తద్వారా భారత స్నాక్స్ మార్కెట్లోకి ఆ ప్రైవేటు ఈక్విటీ సంస్థ అడుగుపెట్టే అవకాశం కనిపిస్తోంది.హల్దీరామ్స్‌లో 51% వాటా కోసం రూ.40,000 కోట్ల వరకు బిడ్ దాఖలు చేయొచ్చని కొనుగోలు చర్చలతో సంబంధమున్న వ్యక్తులను ఉటంకిస్తూ ఒక ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. అంటే హల్దీరామ్స్ విలువను రూ.70,000-78,000 కోట్ల వరకు లెక్కగట్టినట్లు అవుతుంది. చర్చల అనంతరం తుది ఆఫర్ వివరాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఒక శాశ్వత లైసెన్సు ద్వారా హల్దీరామ్స్ ఉత్పత్తుల వ్యాపారంపై బ్లాక్‌స్టోన్‌కు నియంత్రణ వస్తుంది.రెస్టారెంట్లు, బ్రాండ్ లైసెన్సులపై ఇంకా నిర్ణయం జరగలేదని ఆ వర్గాలు చెబుతున్నాయి. బ్రాండ్ హక్కులు, రెస్టారెంట్ కార్యకలాపాలపై హక్కులు హల్దీరామ్ కుటుంబానికే ఉండొచ్చని అంచనా. త్వరలోనే ఈ ఒప్పందం జరగడానికి అవకాశాలున్నాయని ఒక బ్యాంకరు పేర్కొన్నారు. విక్రయ నిబంధనల్లో భాగంగా హల్దీరామ్స్ బ్రాండ్‌ను ఉపయోగించుకున్నందుకు కొత్త యజమానుల నుంచి హల్దీరామ్ కుటుంబానికి వార్షిక రాయల్టీ లభించొచ్చు. ఈ అంశంపై వ్యాఖ్యానించడానికి హల్దీరామ్ సీఈఓ క్రిషన్ కుమార్ చుటానీ నిరాకరించారు.



## అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించాలి...

- ప్రముఖ వైద్యురాలు యలమంచిలి నాగమణి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం: అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించబడాలని ప్రముఖ వైద్యురాలు ఎలమంచిలి నాగమణి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు వారి వారి రంగాల్లో ఏ స్థాయిలో కూడా తమ హక్కులను కోల్పోవద్దని, పరిస్థితులు అధిగమించేలా ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆడపిల్లలు, మహిళలపై జరిగే దురాచారాలు, గృహ హింస, లైంగిక వేధింపులు, అకృత్యాలపట్ల ఐక్యంగా పోరాడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అణచివేత పెరిగిపోయిందని, వారి హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలో మనువాదాన్ని చొప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నయా ఫాసిస్ట్ విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, మాచర్ల భారతి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, పి రమ్య, నాయకులు షేక్ బేగం, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభ స్థలాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) మార్చి 07:

మండలంలోనిగోవర్ధనగిరి గ్రామంలో ఈనెల 16వ జరగబోయే సీఎం సభ స్థలాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజో డు రాంబాబు, తో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఆర్డీవో గోపి రామ్, తహసిల్దార్ మొహసిన్ తో కలసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ జిల్లా నాయకులు మేకల నరేందర్,మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్, బంధ కుమార్, కాంగ్రెస్ నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవ్, మినుముల వెంకట్ రెడ్డి, లోనే శ్రావణ్, నీలం యువరాజ్, ప్రకాష్ రెడ్డి,వడ్లకొండ శివప్రసాద్, బొమ్మన భరత్, రొయ్యల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు రాజ్యాధికారాన్ని సాధించాలి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో శుక్రవారం మండల మున్నూరు కాపు సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీ అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య అధ్యక్షతన, జిల్లా బాధ్యులు బాలిశెట్టి సుందర్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా బాధ్యులు తోటరాజు, ఉప్పు శ్రీనివాసరావు, బండి విజయభాస్కరరావు, లంక నరసింహారావు, నియోజకవర్గం బాధ్యులు యు ఎస్ ప్రకాష్ రావు , మండల కమిటీ ప్రధాన కార్యదర్శి వెలగల మధు, కోశాధికారి అంచ కృష్ణ, కూసాల లక్ష్మీపతి, శెట్టిపల్లి కృష్ణయ్య, గోరంట్ల శ్రీనివాస్, ఆళ్ల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాసరావు, ఉషికల దయాకర్ , రామ్ శెట్టి వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, భూపతి శ్రీనివా్రసావు,పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ.... ఈనెల 9న కొత్తగూడెంలో జరిగే మున్నూరు కాపు సంఘం సమావేశానికి చండగుండ మండలం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీసీ ఉద్యమంలో మున్నూరు కాపులు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. పాలకులు మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయటం తగదన్నారు. మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బపై వాల్ పోస్టర్లు ఆవిష్కరణ..

**ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి /వైరా 7 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్

ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వడదెబ్బ పై అవగాహన కల్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వచ్చేది వేసవికాలం కాబట్టి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కావున ప్రజలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయట ఉండకుండా నీడ ప్రదేశంలో ఉండాలని తెలియజేశారు ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ఉండాలంటే అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దు అత్యవసర సమయంలో ఎండల్లో బయటకు తిరిగినట్లయితే శరీరంలోని ఖనిజాలు మరియు నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంటుంది మామూలుగా ప్రజలు ఉదయం 11 గంటల వరకు పనులు చూసుకొని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకొని సాయంత్రం నాలుగు గంటల తర్వాత మాత్రమే బయటకు రావాలి ఎండలో తిరిగేటప్పుడు తలకు టోపీ

గాని గొడుగు గాని ధరించాలి ˘రీరంలోని ఖనిజ లవణాలు, నీరు చెమట రూపంలో బయటికి పోవడం వల్ల మనిషి డిహైడ్రేషన్ కు గురి అవ్వటం జరుగుతుంది. అందుకని ప్రజలు ఎక్కువగా ద్రవాహారాలు తీసుకోవాలి ముఖ్యంగా మజ్జిగ,నిమ్మరసం,

కొబ్బరి బొండాలు,తాటి ముంజలు, పుచ్చకాయ మొదలైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరిగి వడదెబ్బ బారిన పడకుండా ఉంటారు .ప్రజలు ఈ వేసవికాలంలో శరీరంలో వేడిని పెంచే పదార్థాలు ముఖ్యంగా మద్యపానం,ధూమపానం, మాంసాహారం,నూనె ఎక్కువగా ఉన్న పదార్థాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు, క్యాన్సర్ పేషెంట్లు,షుగర్ పేషెంట్లు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఇటువంటివి వారు ఎట్టి పరిస్థితులలో వేడి ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి రాకుండా ఉండటం మంచిది ప్రజల శరీరం ఎండ బారిన పడకుండా ఉండాలంటే ఖద్దరు దుస్తులు ధరించాలి

పైన పేర్కొన్నబడిన జాగ్రత్తలు తీసుకుంటూ

ఆశా కార్యకర్తల వద్ద అంగన్వాడీ కార్యకర్తల వద్ద ఆరోగ్య కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి ఎవరికైనా అవసరమైన వారు ఆరోగ్య కేంద్రాలలోని ఓఆర్ఎస్ ద్రావణమును తీసుకోవాలి.ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ విజయ్,హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య,భద్రమ్మ, ఆస్పత్రి సిబ్బంది సురేష్, కళావతి,సునీత,త్రివేణి, జ్యోతి మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# సీతారామ ప్రాజెక్ట్ కు సాంకేతిక సలహా మండలి అనుమతుల కోసం కృషి చేయాలి ...

**ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ఈ బడ్జెట్లో 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /వైరా 7 (అక్షరంన్యూస్)

వైరా:- ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్

జిల్లా లో 4,15,621 ఎకరాల కు సాగునీటిని మరో 3,89,366 ఎకరాలను స్థిరీకరించడానికి చెపట్టిన సీతారామ ప్రాజెక్ట్ ను పూర్తి చేయుటకు కేంద్ర సాంకేతిక సలహా మండలి అభ్యంతరాలను నివృత్తి చేసి సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ బ్యారేజి తక్షణమే పూర్తి చేయుటకు అవసరమైన 10 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్లో కేటాయింపులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.

శుక్రవారం వైరా మండలం గోల్లెన్ పాడ్ గ్రామం లో తెలంగాణ రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు తరలింపు కోసం ఖమ్మం జిల్లా ప్రజలు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉంది అని అన్నారు.2005 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన జరిగిన నేటివరకు దుమ్ముగూడెం ప్రాజెక్ట్ పూర్తి కావడం లేదు అన్నారు, 2016 లో కేసిఆర్ ప్రభుత్వం 2005 డిజైన్ మార్చి సీతారామ ఎత్తిపోతల పథకం తోపాటు, సీతమ్మ బ్యారేజి నిర్మాణం కోసం డిజైన్ చేసి దానికి తగిన అంచానాలు తయారు చేసిన కేంద్ర సంస్థలు అనుమతులు అలస్యం తోపాటు నిధులు కేటాయింపులు పూర్తి స్థాయిలో చేయకపోవడం వల్ల సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో ఉపయోగం లోకి రాలేదు అని తాత్కాలిక ఉపశమనం కల్గించే ప్రయత్నం కొన్ని మండలాల్లో సాగు నీరు అందించేందుకు అవకాశం ఉందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు భూ సేకరణ పూర్తి చేయలేదు, ప్రధాన కాలువలు నిర్మాణం లేదు, అండర్ టెనెల్ నిర్మాణం కావాలి, సాంకేతిక సలహా మండలి అనుమతుల సమస్య పరిష్కారం కావాలి వీటి తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్లో 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి అప్పుడు మాత్రమే ఖమ్మం జిల్లా లో పాలేరు కు గోదావరి జలాలు అనుసంధానం పూర్తి చేయుటకు అవకాశం ఉందని అన్నారు. గోదావరి జలాలు తరలింపు లో కరువు మండలాలు, సాగు నీటి ప్రాజెక్టులు పరిధిలో లేని ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, రైతు సంఘం సీనియర్ నాయకులు కొణెదన కోటేశ్వరరావు ,నల్లమోతు వెంకటనారాయణ, వనమా చిన్న సత్యనారాయణ,అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు వెంపటి రాజా, కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరావు, రాజేంద్ర ప్రసాద్, ధర్మారావు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో భూమిని విక్రయించేందుకు యత్నించిన ముఠా అరెస్ట్




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 07 / అక్షరం న్యూస్ : నకిలీ పత్రాలతో ఓ స్థలాన్ని కబ్జా చేసి విక్రయించేందుకు యత్నించిన వారిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ పద్మశ్రీ హిల్స్‌లో (ఫ్లాట్ నెంబర్ 206/ పి, 207 లోని స్థలం) రూ.4 కోట్ల విలువైన 600 గజాల స్థలంను వినితా చౌదరి 2005 లో కొనుగోలు చేశారు. ప్రస్తుతం వినితాచౌదరి చెన్నైలో నివసిస్తున్నారు. అయితే స్థానికంగా ఈ స్థలాన్ని కబ్జా చేశారన వినితా చౌదరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు 14 మందితో కూడిన ముఠా ఈ కుట్రకు తెరలేపినట్లు గుర్తించారు. 7 మంది ముఠా సభ్యులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్‌చేశారు. ప్లాట్ ఓనర్ కు తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించినట్లు పోలీసులు వెల్లడించారు. మరో 7 మంది పరారీ ఉన్నారని, గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి నకలీ ల్యాండ్ డాక్యుమెంట్స్ తో పాటు రూ.1.69 కోట్ల నగదు, మూడు కార్లు, 17 సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ చిగురుమామిడి మార్చ్07(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తీ గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాల్లను.



ఆయాలను పూల బొకెతో మరియు శాలువాలతో సత్కరించడం జరిగింది .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల కంటే భారతదేశంలో స్త్రీలకు ప్రత్యేకమైనటువంటి గౌరవం ఉంటుంది. మాతృదేవోభవ అని మనదేశంలో కన్నతల్లిని మొదటి దేవత గా పూజించడం జరుగుతుంది. పిల్లలందరూ కూడా భవిష్యత్తులో స్త్రీలను గౌరవించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు మంజుల. సంధ్య. సమత. రాధిక. జరీనా. సంగీత కుజుర్. జ్యోతిప్రవకుల్లు. చాందిని నాయక్. సావిత్రి మాలిక్. సుస్మిత మరియు పిల్లలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ..మాజీ ఎంపీ నామ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నామ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేసారని షీ టీమ్స్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.



మహిళా వ్యాపార వృద్ధికి వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలిపారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, రాజకీయాలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగసమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలపై అణచివేత, వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు మరింతగా ముందుకు రావాలన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## రుక్మాపూర్ జడ్పీఎచ్ఎస్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం జెడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఇట్టి సందర్భంగా పాఠశాల మహిళ ఉపాధ్యాయులను, వంట పని మనుషులను శాలువాతో సన్మానించి మెమొంటోతో సత్కరించారు.అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ లైంగిక వేధింపులు మానభంగాలు అత్యాచారాలు దోపిడీ, దౌర్జన్యాలపై వివరణ ఇస్తూ అవగాహన కల్పించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొట్టమొదట ప్రపంచంలోని చికాగో న్యూయార్క్,రష్యా, జర్మనీ ఐరోపా దేశాలలో ప్రారంభమైందని తెలిపారు. తర్వాత భారత దేశంలో ఐక్యరాజ్యసమితిలో ప్రారంభమైందని తెలిపారు.మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నిరోధకంపై,మహిళల రక్షణ పై అనేక చట్టాలు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలియజేశారు.ఇట్టి రక్షణ చట్టాలను మహిళలు ఉపయోగించుకుని ధైర్యంగా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకు ఎదగాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ సంగణభట్ల సురేందర్,సముద్రాల అంజయ్య,బండపల్లి మల్లికార్జున్,పాల్గొన్నారు.సన్మాన గ్రహీతలు గట్టు శ్రీవాణి,మాధవరపు శారద,సుంకె ఉమాదేవి,కుంభాల రుషియేంద్రమని,గుండు పుష్పలత,తిప్పర్తి ఇందిరా, గసికంటి యశోద లను,వంట మనుషులు లంక దేవమ్మ,లంక దుర్గమ్మ, లంక మంజుల,లంక అంజలీలను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి మేమంటోతో సత్కరించారు.

## బీజేఎంసీలో విద్యుత్ సమస్యలపై చర్యలు తీసుకోవాలి



– నాయకులు నల్లగొప్పుల హరీష్ గౌడ్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 07 / అక్షరం న్యూస్ : ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతన ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని రాజేంద్రనగర్ విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఇంజనీర్ ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇదివరకే మంజూరు చేసిన ట్రాన్స్ఫార్మర్లను, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో పలుచోట్లలో ఇంకా అమర్చలేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. వాటిని తక్షణమే వాటిని బిగించాలని కోరారు. ఈ మేరకు సూపరిండెంట్ ఇంజనీర్ మంజూరైన ట్రాన్స్ఫార్మర్లను వీలైనంత త్వరగా బిగించి, విద్యుత్తు అంతరాయాలు లేకుండా చేస్తామని సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఇంకా కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న విద్యుత్ పనులను కూడా వెంటనే పూర్తిచేయాలన్నారు.

## ఇంజం అనురాగ్ ను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /తల్లాడ 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన ఇంజం కృష్ణార్జునరావ్-విజయలక్ష్మి దంపతుల కుమారుడు చిరంజీవి ఇంజం అనురాగ్ వివాహం సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు బిల్లుపాడు గ్రామంలో జరుగు కార్యక్రమానికి హాజరై అనురాగగ్ ను అక్షింతలు వేసి దీవించారు.ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు దుండేటి వీరారెడ్డి,గోవిందు శ్రీనివాసరావు,కేతేపల్లి భాస్కరరావు,పొట్టేటి జనార్దన్ రెడ్డి,పగిడిపల్లి బాబు,పడాల లచ్చిరెడ్డి, సాక్షి విలేకర్ నారాయణ తదితరులు పాల్గొని అక్షింతలు వేసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు...

## మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా శ్రమించాలి

**నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 07 / అక్షరం న్యూస్ :

మహిళలు తమ శక్తిని నమ్ముకొని దైర్యాన్ని కూడగట్టుకొని ఏ పని చేసినా అనుకున్న లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంటారని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో స్థానికులు సిద్దిరాల సంతోష్ సహకారంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సంత్కారం చేశారు. సిద్దారాల సంతోష్ కు క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. "మహిళల హక్కులు, సాధికారిత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొన్న మహిళలను సన్మానించడం తమకు గర్వకారణమన్నారు. మహిళల శక్తిని గుర్తించి, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతేకాక క్లబ్ తరపున భవిష్యత్తులో మహిళా సాధికారతను పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన సిద్ధిరాల సంతోష్‌కు, క్లబ్ సభ్యులకు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహిళాలు మాట్లాడుతూ.. తమ సేవను గుర్తించి ఈ సందర్భంగా సన్మానం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంకృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ విజయ లక్ష్మి, చెన్నమ్మ, చెన్నమ్మ, హేమలత,అనిత లక్ష్మి మాధవి, మహిళలు ఆర్పీలు ఆశవర్కర్లు, ఏ ఎన్ ఏం తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో నేటి నుండి జాతరకు ముస్తాబైన శివాలయం..

**కార్యక్రమం లో మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హను మంతరావు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

శుక్రవారం నుండి 11 వ తారీకు వరకు కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో జరిగే శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా జాతర కార్యక్రమం నాలుగు రోజులపాటు ఘనంగా జరుగుతుందని గ్రామ పెద్దలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు తెలిపారు. శివాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా పెద్దలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి తర్వాత తొమ్మిది రోజులకు పండితాపురం గ్రామంలో అనాది నుండి శివాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ%శీ% నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడలి తీర్థాల జాతర తర్వాత అతిపెద్ద జాతర గ్రామంలో జరుగుతుందని, ఈ జాతరలో దాదాపు నాలుగైదు జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది భక్తులు పాల్గొంటారని, సాంస్కృతిక కార్యక్రమాలతో , ఊరేగింపు కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించబడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి సుగంధం రామలి%శీ%గేశ్వరశర్మ,, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ అంబటిపూడి వెంకటయ్య, మేకల మల్లికార్జునరావు, కొమ్మిని శ్రీనివాసరావు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, పసుమర్తి సత్యం, అంబడిపూడి శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్ శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడి పల్లి సైదులు దొడ్ల మల్లేష్ దండగల దేవేంద్ర అయితన బోయిన సత్యం భానోత్ భీముడు, బత్తుల వీరబాబు, బత్తుల నాగరాజు చల్ల మల్లయ్య మొగిలి శ్రీను, బోడ శ్రీను, శబరి నాథ్, దొడ్ల నాగేశ్వరరావు, జలగం శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 07 / అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఈవీఎం గోడౌన్ లో ఈవీఎం మిషన్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు. మూడు నెలల్లో కొసరి జరిగే సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, పలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులు బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదు..

- **పదివేల కోట్ల పెండింగ్ బిల్స్ క్లియర్ చేశాం.**
- **మిగిలిన పెండింగ్ బిల్స్ త్వరితగతిని చెల్లిస్తాం..**
- **ఉద్యోగుల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7( అక్షరంన్యూస్,)

ప్రభుత్వ ఉద్యోగులు వారి బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదని,ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పదివేల కోట్ల బకాయిలను చెల్లించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా పనిచేసిన ఉద్యోగులు దాచుకున్న డబ్బు కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను అర్థం చేసుకొని ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్స్ పెండింగ్లో పెట్టి వెళ్లిందని, గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని వివరించారు. పాత, కొత్త పెండింగ్ బిల్స్ 10,000 కోట్లు తమ ప్రభుత్వం క్లియర్ చేసిందని తెలిపారు. మరో ఎనిమిది వేల కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయి అని వివరించారు. రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల 500 నుంచి 600 కోట్ల వరకు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారి సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నెలలో ఏ తేదీలో జీతాలు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేదని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతభత్యాలు చెల్లిస్తున్నామని, రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది (ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్) సిబ్బంది ఉన్నారని తెలిపారు. కేవలం రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ తదితర బిల్లును మాత్రమే పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరలో క్లియర్ చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడానికి వివిధ క్యాబినెట్ సభ్యులు ఉన్నాయని ఆ సమస్యలు కూడా త్వరలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని వివరించారు. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, వివిధ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు, మున్సిపల్, వైద్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాపర్ వైర్ దొంగతనం నిందితులను రిమాండ్ కి తరలింపు

**నిందితులను పట్టుకున్న చొప్పదండి**

**ఎస్సై అనూష ని, మిగతా సిబ్బంది ని అభినందించిన కరీంనగర్ పోలీసు కమీషనర్**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్)

చొప్పదండికి పట్టణం లోని శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపు యొక్క గోదాంలో ఉన్న కాపర్ వైరు దొంగతనం చేసిన కేసులో ఇదివరకే ఇద్దరు దొంగలను అరెస్టు చేసి జైలుకి పంపించామని, ఇదే కేసులో ఏ2 గా ఉన్న రాంటెక్ శివప్రసాద్,అతని స్నేహితులు గోగులకొండ మహేష్,కడారి అభిషేక్ లు కలిసి దొంగతనం చేసినారని, చొప్పదండి పోలీసులు ఇదివరకే మహేష్,అభిషేక్ లను రిమాండ్ కి పంపించిన విషయం తెలుసుకొని తన దగ్గర దొంగతనం చేసిన కాపర్ వైర్ లో 100 కిలోలు అమ్ముకోగా మిగిలిన10 కిలోల కాపర్ వైరు శివప్రసాద్ తన వద్దనే ఉంచుకున్నాడని, పోలీసులకు దొరకకూడదని ఉద్దేశంతో 10 కిలోల కాపర్ వైరు తీసుకొని పారిపోతున్న క్రమంలో చొప్పదండి పోలీసులు శివప్రసాద్ ని తన ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో అతని వద్ద ఉన్న 10 కిలోల కాపరు వైరు సీజ్ చేస్తూ అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని మ్యాజిస్ట్రేట్ అతనికి 14 రోజుల రిమాండ్ విధించారని చొప్పదండి పోలీసులు తెలిపారు.

ఈ కేసు చేదనలో భాగంగా ముగ్గురు నిందితులను పట్టుకొని 60 కిలోల కాపర్ వైరు,ఒక సెల్ ఫోన్ సీజ్ చేయడం లో కృషిచేసిన ఎస్సై అనూష, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి,కానిస్టేబుళ్లు అనిల్,శ్రీధర్ ఖలీఫా, భార్గవ్ లను కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి అభినందించారు.

# నేడు రూప రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 07 / అక్షరం న్యూస్ : స్త్రీలే సమాజానికి నిజమైన వాస్తుశిల్పులు ఇంటి నుండి ఆఫీసుల వరకు దేనినైనా మహిళలు అందంగా నిర్మించగలరు అని మణికొండ బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లాలమ్మ గార్డెన్స్ లో పట్లోళ్ల రూపా రెడ్డి ఆధ్వర్యంలో నేడు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు అని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహిళలు వివిధ సేవలతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

## వైరా లో విద్యుత్ సరఫరా కు అంతరాయం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 7 (అక్షరంన్యూస్)

వైరా సబ్ స్టేషన్, మరమ్మతుల దృష్ట్యా వైరా, వైరా సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిసర గ్రామ ప్రాంతంలో ఉదయం 09.00నుండి 11.00వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ మండల అధికారి పి. సుందర్ కుమార్ తెలిపారు.

కావున గృహ, వాణిజ్య రైతులు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలి వైరా ఏఈ సుందర్ కుమార్ కోరారు.

# సిరిసిల్ల పట్టణ 29వ వార్డులో కోతుల బెడద

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చ్ 7 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం 29వ వార్డు శివనగర్ లో కోతుల బెడదతో వార్డు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రతిరోజు కోతులు ఇండ్లలో చొరబడి నిత్యవసర వస్తువులను చిందరవందర చేస్తూ చిన్నారులను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని వార్డ్ ప్రజలు ఆరోపించారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కట్టెలతో ఏర్పాటు చేసిన కామన్ లో బైక్ ఇరుక్కుని యువకునికి తీవ్ర గాయాలు

- **టెంపుల్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల యువకుడికి తీవ్ర గాయాలు**
- **మొద్దు నిద్రలో అధికారులు**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మార్చ్ 7 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం ఒకటవ వార్డు రగుడు చౌరస్తా జంక్షన్లో మహాశివరాత్రి సందర్భంగా కట్టెలతో ఏర్పాటుచేసిన కమాన్ లో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన నాగ ప్రశాంత్ అనే యువకుడు వేములవాడలో తన పనులను ముగించుకొని తిరుగు ప్రయాణంలో రగుడు చౌరస్తాలోని కట్టెల కామాన్ లో బైకుతో ఇరుక్కొని తీవ్ర గాయాలు అయ్యాయి. ఇది గమనించిన కొంతమంది యువకులు అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. మహాశివరాత్రి గడిచి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు కట్టెల కమాన్ ను తొలగించ లేదని టెంపుల్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఒక యువకుడు తీవ్ర గాయాలు అయ్యాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రమాదాలకు అడ్డగా మారిన రగుడు జంక్షన్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన నుండి రగుడు జంక్షన్ లో ప్రతిరోజు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు మండిపడ్డారు. తెలంగాణలో దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి భక్తులు తరలివస్తారు. వేములవాడకు వెళ్లాలంటే సిద్దిపేట, కామారెడ్డి, సిరిసిల్ల, కలెక్టర్ కార్యాలయం నుండి రగుడు జంక్షన్ గుండ ప్రతిరోజు వేల సంఖ్యల బస్సులు బైకులు వాహనాలు వెళ్తుంటాయి. కొత్తగా వచ్చే భక్తులు ఎటువైపు వెళ్ళాలో సూచిక బోర్డులు లేక తికమకపడుతూ ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జంక్షన్ నుండి ప్రయాణికులు ఎటు వెళ్లాలన్న బస్ స్టాపులు ఏర్పాటు చేయలేదని కనీసం తాత్కాలిక మౌలిక వసతులు కల్పించలేదని మండిపడ్డారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరియైన సూచిక బోర్డులు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# నిజమైన పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం



చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్..

చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్)

నిజమైన సేవ చేస్తున్న పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం లాంటి వారని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.చొప్పదండి మండల కేంద్రంలోని హెూలీ షాలోమ్ చర్చ్ లో వాయిస్ ఆఫ్ లవ్ ఫౌండేషన్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 మంది ఉత్తమ పాస్టర్లకు అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తూరి మహేష్ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో రకాల ఇబ్బందులు ఉన్నాయని వాటిని ఎదుర్కొంటూ మంచిని ప్రోత్సహిస్తున్న పాస్టర్లను సన్మానం చేయడం శు భసూచకమని అన్నారు.ఎన్నో అష్ట కష్టాలు ఎదుర్కొని సేవలో ముందుకు సాగుతున్న సేవకులను సన్మానికి ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. ఏసుప్రభు ప్రేమ కృపా కనికరం మంచితనాన్ని బోధిస్తూ పాస్టర్లు ముందుకు సాగుతూ ఉంటారని వారిపై కొన్ని సందర్భాల్లో మతోన్మాదులు దాడి చేయడం దురదృష్టకరమని అన్నారు.. పాస్టర్లు ప్రపంచ శాంతి కోసం ప్రజల శాంతి సౌభాగ్యం కోసం విరివిగా ప్రార్ధనలు చేయాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ ప్రసంగీకులు డాక్టర్ ప్రవీణ్ పగడాల మాట్లాడుతూ క్రైస్తవ్యం పై చాలా మంది చిన్నచూపు చూస్తున్నారని, దేవుని ప్రేమ తెలుసుకొని అన్ని రకాల ఇబ్బందులు పడుతున్న వారు సహజంగా క్రైస్తవులుగా మారుతారని అన్నారు.ప్రపంచ క్రైస్తవులంతా శాంతి సమాధాన కోసం సమాజ సేవ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 25 మందికి పాస్టర్ పాస్టర్లు పాస్టరోల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్ లని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎఱ్ఱామల్లేశం, బిషప్ శాంతి కుమార్, అమోస్ , యాది ప్రకాష్, అబ్రహం, వినయ్ సాగర్, శ్యామ్సన్ , ప్రకాష్, కొంతమంది పాస్టర్లు పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి కెనాల్ వద్ద సాగు చేస్తున్న మొక్క జొన్న పంటను పరిశీలించిన..తాసిల్దార్ కె.వి శ్రీనివాసరావు మండల వ్యవసాయ శాఖ అధికారి మాయన్ మంజుఖాన్



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ వైరా 7 (అక్షరంన్యూస్)

వైరా మండల పరిధిలోని అష్ణ గుర్తి గ్రామంలో ఎన్ ఎస్ వి కెనాల్ ద్వారా సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలను తాసిల్దార్ కె .వి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి మాయన్ మంజుఖాన్ వారు రైతులతో కలిసి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు శనివారం నుండి వారాబంది ప్రకారం ఎన్ఎస్పి కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. అని రైతులకు సూచించారు. రైతులందరూ ఈ నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతులందరూ వారాబంధి లేకుండా నేరుగా విడుదల చేయాలని రైతులు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అష్ణగుర్తి మాజీ సర్పంచ్ ఇటికల మురళి, ఆరేపల్లి శ్రీను, గుమ్మ వెంకటేశ్వర్లు, గుమ్మ హరికృష్ణ,చిత్తరు నవీన్, కొండ ఆనందరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : రంజాన్ మాసం సందర్భంగా 60వ డివిజన్ రామన్నపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శు భాకాంక్షలు తెలిపి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ వారు జడ్పీఎచ్ఎస్ విద్యార్థినిలకి సైకిళ్ల పంపిణీ



చొప్పదండి /కరీంనగర్,మార్చి 07 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని జడ్పీఎచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థినిలకి శుక్రవారం రోజున ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ వారు 18 మంది విద్యార్థినిలకి సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ యొక్క పంపిణీ కార్యక్రమం ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ జనరల్ సెక్రటరీ ఏ జమున, పవీణ్ ల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రుల సమక్షంలో సైకిల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జే. శ్రీనివాస్,ఉపాధ్యాయలు యామ తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీఏ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన..తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీఏ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 7 (అక్షరంన్యూస్)

కూసుమంచి : కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.5.50 కోట్లను మంజూరు చేస్తూ ఉన్నత విద్యా ప్రభుత్వ సెక్రటరీ యోగిత్ రాణా ఈ నెల ఆరవ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. రూ.5 కోట్లను నూతన భవన నిర్మాణానికి, రూ.25 లక్షలను ల్యాబ్ పరికరాల కొనుగోలుకు, కంప్యూటర్లు, ఆఫీస్ పరికరాల కొనుగోలుకు మరో 25 లక్షలను మొత్తంగా రూ.5.50 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# చిత్రోదయం

# సినీప్రియులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్

**రూ.200లకే సినిమా టికెట్లు పరిమితం**




సినిమా ప్రియులకు కర్ణాటక ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో సినిమా టికెట్లను రూ.200కే పరిమితం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఆ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య కీలక ప్రకటన చేశారు. 2025-26కు సంబంధించిన కర్ణాటక బడ్జెట్‌ను నేడు ప్రవేశపెట్టారు. రూ.4,08,647 కోట్ల బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలు, సినిమా ప్రమోషన్స్, మహిళా సాధికారికత వంటి అంశాల గురించి ఈసారి బడ్జెట్‌లో కీలకంగా ప్ర స్తావించారు. ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో సినీ రంగానికి సంబంధించి కీలక నిర్ణయాలను ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్స్ థియేటర్లలో సినిమా టికెట్ ధరను రూ.200కే పరిమితం చేస్తున్నట్లు చెప్పారు. సామాన్యులకు కూడా సినిమాను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా కన్నడ సినిమాల ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ని కూడా తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురానున్నట్లు సీఎం ప్రకటించారు.

## నా ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయింది : సంగీత దర్శకుడు ఇమ్మాన్



నేషనల్ అవార్డు విన్నర్, ప్రముఖ తమిళ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయ్యింది. ఈ విషయాన్ని ఇమ్మాన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన అభిమానులకు తెలియజేశాడు. నా అధికారిక ఎక్స్ ఖాత హ్యాక్‌కి గురైంది. హ్యాకర్ నా ఖాతాకు సంబంధించిన ఈమెయిల్, పాస్‌వర్డ్‌ను మార్చాడు అలాగే గత 24 గంటల్లో నా ఖాతా నుంచి పోస్ట్‌లు పెట్టాడు. నేను ప్రస్తుతం 'ఎక్స్' సపోర్ట్ కోసం సంప్రదించాను. నా ఖాతాను వీలైనంత త్వరగా తిరిగి పొందేందుకు వేగంగా పని చేస్తున్నాను. నేను గత 20 సంవత్సరాలుగా సంగీత రంగంలో ఉన్నాను. అందువలన నా విశ్వసనీయత అలాగే నా అనుచరులతో ఉన్న రిలేషన్ నాకు చాలా ముఖ్యం. హ్యాకర్ ఎదైన పోస్ట్ పెట్టి తప్పు దారి పట్టించే అవకాశం ఉంది. కాబట్టి నా ఖాతా నుండి వచ్చే ఏవైనా అనుమానాస్పద పోస్ట్‌లు లేదా సందేశాలను ప్రస్తుతానికి పట్టించుకోవద్దని అందరినీ కోరుతున్నానంటూ ఇమ్మాన్ వెల్లడించాడు. నేను ఎక్స్ (ట్విట్టర్) ను తక్షణ చర్య తీసుకోవాలని, నాకు ఖాతా యాక్సెస్ తిరిగి పొందడంలో సహాయం చేయాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను. నా ఖాతా మళ్లీ తిరిగి వస్తే మీకు అప్‌డేట్ చేస్తానని ఇమ్మాన్ వెల్లడించాడు.

## నా భర్తతో ఎలాంటి విభేదాలు లేవు : కల్పన



సింగర్ కల్పన కోలుకోగా ఆమె తాజాగా వీడియో విడుదల చేసింది. తన భర్తపై మీడియాలో తప్పు డు ప్రచారం జరుగు తుందని, దానిని ఆపేయాలని వీడియోలో చెప్పింది. నేను నా భర్త నా కూతురు సంతోషంగా ఉన్నాం. నాకు ఇప్పుడు 45 సంవత్సరాలు. ఈ వయస్సులో పీహెచ్ డీ, ఎల్ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లనే ఇవన్నీ చేస్తున్నాను. మా కుటుంబం చాలా అన్యోన్యంగా ఉంది. వృతిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. అందుకే చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన టాబ్లెట్స్ కాస్త ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువలన స్పృహ తప్పి పడిపోయాను నా భర్త సకాలంలో స్పందించడం, కాలనీ వాసులు, పోలీసులు సకాలంలో స్పందించడం వలన ఈ రోజు నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మీ ముందుకు వస్తాను. ఆయన సహకారం వలన అన్ని రంగాలలో రాణిస్తున్నాను. నా జీవితంలో బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి ఎంక్వైరీ చేసిన అందరికి నా కృతజ్ఞతలు అని కల్పన వీడియోలో తెలిపింది.

# పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నాగచైతన్య దంపతులు



హానిమూన్‌కు వెళ్లిన చైతన్య,శోభిత..ఫొటోలు వైరల్

'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం తన పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. పెళ్లి అయిన అనంతరం తొలిసారి తన భార్య శోభితా ధూళిపాళ్లతో కలిసి ఇంటర్‌నేషనల్ ట్రిప్ యూరప్ వెకేషన్‌కు వెళ్లగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలను శోభితా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇద్దరి కలిసి ఫుడ్ తింటున్న ఒక ఫొటోను పోస్ట్ చేయడంతో పాటు దీనికి 'వైబ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం వైరలవుతున్న ఈ ఫొటోను మీరు చూసేయండి. సమంతతో విడాకుల అనంతరం చైతూ శోభితాతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహం చేసుకున్నారు. అయితే పెళ్లి అయిన అనంతరం నాగ చైతన్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో ట్రిప్ వెళ్లకుండా సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసింది ఈ జంట. ఇప్పుడు సినిమాల నుంచి విరామం తీసుకున్న చైతూ తాజాగా హనీమూన్ ట్రిప్ వెళ్లినట్లు తెలుస్తుంది. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవల తండేల్‌తో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ప్రస్తుతం విరుపాక్ష దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక సినిమా చేయబోతున్నాడు. మైథాలాజికల్ సైన్స్ ఫిక్షన్‌గా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కనుంది.

# క్రీడోదయం

# రోహిత్ వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేయాలి

**ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదు**

**దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్**

భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కొంతకాలంగా డిఫరెంట్ అప్రోచ్ ఫాలో అవతున్న సంగతి తెలిసింది. ప్రత్యర్థి ఎవరైనా, ఏ గేమ్ అయినా, ధాటిగా బ్యాటింగ్ చేసి జట్టుకు ఫ్లైయింగ్ స్టార్ట్ ఇస్తున్నాడు. అయితే దీని వల్ల చాలాకాలంగా తను 20- 40 పరుగుల మధ్యే ఔటవుతున్నాడు. తాజాగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ కూడా దీన్ని సమర్థించాడు. రోహిత్ అందించే స్టార్ట్ తమకెంతో అవసరమని వ్యాఖ్యానించాడు. తన నుంచి ఇలాంటి ఇన్నింగ్సే కోరుకుంటున్నాట్లు పేర్కొన్నాడు. అయితే తాజాగా దీనిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. రోహిత్ ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదని, తను వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తే జట్టుకే మంచిదని వ్యాఖ్యానించాడు. ఏ బ్యాటర్ కైనా, 25-30 పరుగులు చేస్తే ఆనందంగా ఉండదని, వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసి పరుగులు భారీగా సాధించాలని ఉంటుందని పేర్కొన్నాడు. రోహిత్ చాలా ప్రతిభావంతుడైన ప్లేయరని, అతడు ఎక్కువ సేపు క్రీజులో ఉంటే మ్యాచ్ ను ప్రత్యర్థి నుంచి దూరం చేస్తాడని గావస్కర్ గుర్తు చేశాడు. 25 ఓవర్లపాటు బ్యాటింగ్ చేస్తే ఇండియా కచ్చితంగా 180-200 పరుగులు చేస్తుందని, అప్పటికి ఒకట్రెండు వికెట్లు కోల్పోయినా, తర్వాత బ్యాటర్ల సహకారంతో ఇండియా 350 పరుగుల మార్కును ఈజీగా చేరుకోగలదని పేర్కొన్నాడు. అలా చేస్తే టీమిండియాకి తిరుగుండదని వ్యాఖ్యానించాడు. రోహిత్ దగ్గర చాలా షాట్లు ఉన్నాయని, మిగతా బ్యాటర్ల కంటే బంతిని బాగా టైమ్ చేయగల సామర్థ్యం అతని సొంతమని ప్రశంసించాడు. అలాంటి బ్యాటర్ ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. చాలా తక్కువ పరుగులకే ఎక్కువ సార్లు ఔటవడం రోహిత్ కు కూడా నచ్చబోదని గావస్కర్ పేర్కొన్నాడు. ఏ బ్యాటర్ అయినా సుదీర్ఘంగా బ్యాటింగ్ చేయడానికి మొగ్గు చూపుతాడని, అనవసర దూకుడు కన్నా వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తేనే వన్డేల్లో భారీ స్కోర్లు సాధించవచ్చని పేర్కొన్నాడు. మరోవైప వన్డేల్లో సుదీర్ఘమైన బ్యాటింగ్ చేయగల సత్తా రోహిత్ కు ఉంది. వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 264 పరుగుల రికార్డు రోహిత్ పేరిటే ఉంది. అలాగే మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ప్లేయర్ గా రోహిత్ రికార్డులకెక్కాడు. దీంతో రోహిత్ సుదీర్ఘంగా బ్యాటింగ్ చేసి, సెంచరీలు సాధించాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న భారత్.. లీగ్ దశతోపాటు సెమీస్ లోనూ అజేయంగా నిలిచి, ఫైనల్ కు చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో మాజీ చాంపియన్ న్యూజిలాండ్ ను తలపడనుంది. ఇక ఇప్పటివరకు జరిగిన రెండు ఐసీసీ ఫైనల్స్ లోనూ కివీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్స్ లోనూ ఇండియా ఓడిపోయింది. ఆదివారం జరిగే మ్యాచ్ లో గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది.

# ఐపీఎల్ టికెట్ల విక్రయాలు ప్రారంభం..

**ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభం**

ఐపీఎల్ జోష్ ప్రారంభమైంది. ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే మెగా టోర్నీ కోసం టికెట్ల అమ్మకాలు కూడా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి టికెట్లు అమ్మకాలు స్టార్ట్ చేసినట్లు సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తెలిపింది. జొమాటో కు చెందిన డిస్ట్రిక్ట్ యాప్ లో ఈ టికెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. ప్రతి రెండు టికెట్లకుగాను ఒక జెర్సీని బహుమతిగా ఇవ్వనుంది. గత కొంతకాలంగా ఈ స్ట్రేటజీని ఫ్రాంచైజీ ఫాలో అవుతోంది. ఆన్ లైన్ లో టికెట్లు అమ్మకాలు జరుపుతుండగా, వీటిని ఫిజికల్ గా ఎక్కడ తీసుకోవాలో ఫ్రాంచైజీ తెలుపలేదు. దీనిపై కాస్త గందరగోళం నెలకొంది. అయితే త్వరలోనే దీనిపై స్పష్టత రానుందని తెలుస్తోంది. ఇక హైదరాబాద్ లో ఈనెల 23న రాజస్థాన్ రాయల్స్ తో తొలి మ్యాచ్ ను ఆడనుంది. అలాగే 27న లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్ లకు సంబంధించిన టికెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఫ్రాంచైజీ పేర్కొంది. ఇక గతేడాది రన్నరప్ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బైడెన్ కార్స్ స్థానంలో వియాన్ ముల్డర్ ను జట్టులోకి తీసుకుంది. తను గాయపడటంతో ఈ మార్పు చేసినట్లు తాజాగా ఒక ప్రకటనలో ఫ్రాంచైజీ యాజమాన్యం తెలిపింది. ముల్డర్ సౌతాఫ్రికాకు మూడు ఫార్మాట్లలో ప్రాతినిథ్యం వహిస్తున్నాడు.

18 టెస్టులు, 25 వన్డేలు, 11 టీ20లు ఆడిన అనుభవం ముల్డర్ సొంతం. ఇక బుధవారం న్యూజిలాండ్ తో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ముల్డర్ ఆడాడు. అతడిని రూ.75 లక్షలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. ఈసారి సన్ రైజర్స్ మరింత బలంగా మారింది. ఇషాన్ కిషన్, మహ్మద్ షమీ, అభినవ్ మనోహర్ లాంటి ఆటగాళ్లతో పటిష్టంగా ఉంది. దానికి తోడు ముల్డర్ లాంటి ఆల్ రౌండర్ తోడయ్యాడు. ఇక లీగ్ షెడ్యూల్ తో పాటు నాకౌట్ మ్యాచ్ లను కూడా ఈసారి ప్రకటించారు. మే 20న క్వాలిఫయర్ -1, 21న ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరుగుతాయి. మే 23న క్వాలిఫయర్-2, మే-25న ఫైనల్ మ్యాచ్ లు ఈడెన్ గార్డెన్స్ జరుగుతాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబద్ జట్టు విషయానికొస్తే తొలి మ్యాచ్ ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడనుంది. సొంతగడ్డపై ఏడు, వేరే జట్ల వేదికలపై ఏడు మ్యాచ్ లను ఆడుతుంది. సొంతగడ్డపై రాజస్థాన్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ (మార్చి 27న), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్ కతా నైట్ రైడర్స్ (మే 10న)తో ఆడుతుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609